TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 14 | బుధవారం, జనవరి 14 , 2026 | పేజీలు - 8 | వెల : రూ. 4 /-



2వ పేజీలో...

ఇరాన్‌తో వ్యాపారం చేస్తే అమెరికా

## 'టారిఫ్' వాత

### ట్రంప్ సంచలన ప్రకటన

- ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలున్న దేశాలపై 25 శాతం అదనపు సుంకం
- భారత్, చైనా సహా పలు దేశాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం
- ఇరాన్ నిరసనల్లో 648 మంది మృతి
- సైనిక చర్యకు సిద్ధమని ట్రంప్ హెచ్చరిక




2వ పేజీలో...

భారతీయులకు జర్మనీ

## తీపి కబురు

### ఇకపై ట్రాన్సిట్ వీసా అవసరం లేదు!

- జర్మనీ మీదుగా ఇతర దేశాలకు వెళ్లే భారతీయులకు వీసా కష్టాల నుంచి విముక్తి
- జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్స్ భారత పర్యటనలో కీలక ప్రకటన
- రెండు దేశాల మధ్య బలపడనున్న వ్యూహాత్మక సంబంధాలు
- జర్మనీలో పెరగనున్న భారతీయ విద్యార్థులు, నిపుణుల అవకాశాలు

ఢిల్లీ,: అంతర్జాతీయ ప్రయాణాలు చేసే భారతీయులకు జర్మనీ ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. జర్మనీ మీదుగా మూడో దేశానికి వెళ్లే భారతీయ ప్రయాణికులు ఇకపై విడిగా ట్రాన్సిట్ వీసా తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోదీ, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్స్ మధ్య జరిగిన భేటీ అనంతరం విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. సాధారణంగా భారతీయులు జర్మనీ విమానాశ్రయాల ద్వారా ఇతర దేశాలకు వెళ్లాలంటే ట్రాన్సిట్ వీసా తప్పనిసరి. తాజా నిర్ణయంతో పేపర్ వర్క్ తగ్గడమే కాకుండా ప్రయాణం మరింత వేగంగా, సులభంగా సాగుతుంది. ఈ చారిత్రాత్మక నిర్ణయంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేస్తూ ఛాన్సలర్ మెర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇది రెండు దేశాల ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఛాన్సలర్ మెర్స్ తొలిసారిగా భారత్‌లో పర్యటిస్తున్న క్రమంలో విద్య, పరిశోధన, ఉపాధి రంగాలపై ప్రత్యేక చర్చలు జరిగాయి. జర్మనీలో పెరుగుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్యను నేతలు స్వాగతించారు.



ఇరాన్ సంక్షోభం..

రష్యాకు నెల రోజుల్లో

## మూడో గట్టి ఎదురుదెబ్బ

- ప్రభుత్వ వ్యతిరేక నిరసనలతో అట్టుడుకుతున్న ఇరాన్
- తీవ్ర ఆర్థిక సంక్షోభంతో మొదలై పాలన మార్పు డిమాండ్
- ఇంటర్నెట్ నిలిపివేసి ఉక్కుపాదం మోపుతున్న ప్రభుత్వం
- ఆందోళనల్లో వేలాది మంది మృతి చెందినట్లు ఆరోపణలు
- రష్యాకు నెల రోజుల వ్యవధిలో ఇది మూడో ఎదురుదెబ్బ

ఢిల్లీ,: ఇరాన్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలతో అట్టుడుకుతోంది. తీవ్ర ఆర్థిక సంక్షోభంతో మొదలైన ఈ ఆందోళనలు, ఇప్పుడు దేశ నాయకత్వాన్ని మార్చాలనే డిమాండ్‌తో విప్లవంగా మారుతున్నాయి. ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ, దేశవ్యాప్తంగా ఇంటర్నెట్‌ను దాదాపుగా నిలిపివేసి, వందలాది మంది మృతికి కారణమవుతున్నా ప్రజలు వెనక్కి తగ్గడం లేదు. ఈ పరిణామాలు మధ్యప్రాచ్యంలోనే కాకుండా ప్రపంచ రాజకీయాల్లోనూ తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి.




2వ పేజీలో...

ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా

## బుద్ధి చెబుతాం

- ఆపరేషన్ సిందూర్‌లో భూతల దాడులకు కూడా సిద్ధపడ్డాం
- భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత
- షక్సాగామ్ వ్యాలీ ఎప్పటికీ భారత్‌లో భాగమే
- మీడియా సమావేశంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

న్యూఢిల్లీ, జనవరి13 : ఉగ్రవాదులు తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతామని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ..భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత దీనిద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలుచేశాం. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో మన సైనిక దళాలు అత్యంత సమర్థంగా పనిచేశాయి.



కుంభమేళాకు మించి

## సమ్మక్క-సారలమ్మ జాతర

- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు
- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- మేడారం జాతర ఏర్పట్లపై మంత్రులు అద్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క

హైదరాబాద్,జనవరి 13 : ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేడ్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు..

కేటీఆర్‌కు మరో

## అరుదైన గౌరవం..

### కొలంబియా బిజినెస్ స్కూల్‌లో ప్రసంగించాలని ఆహ్వానం

హైదరాబాద్,జనవరి 13 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బీఆర్ఎస్ హయాంలో మంత్రిగా ఆయన చేసిన అసాధారణ కృషిని, తెలంగాణను ప్రపంచపటంలో సమున్నత స్థాయిలో నిలిపిన తీరును గుర్తిస్తూ.. అంతర్జాతీయ వేదికలపై ఆయన ఆలోచనలను పంచుకోవాల్సిందిగా ఆహ్వానం అందింది. సాంకేతికత, పాలన, సుస్థిర అభివృద్ధి, పట్టణ అభివృద్ధి, ఆర్థిక వృద్ధిపై ఆయనకు ఉన్న లోతైన అవగాహన ప్రపంచవ్యాప్తంగా విద్యా, విధాన నిర్ణేత, వ్యాపార వేదికలపై బలమైన ముద్ర వేసింది. ఈ క్రమంలో న్యూయార్క్ నగరంలోని కొలంబియా బిజినెస్ స్కూల్ లో 2026 ఏప్రిల్ 4న జరగనున్న '21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ ' లో ప్రసంగించాలని కేటీఆర్‌కు ఆహ్వానం అందించింది.



## గులాబీ చిక్కుముళ్లు..

కవిత తప్పెంత..?

కేటీఆర్ చేసిన ద్రోహం ఏంటి..?

2వ పేజీలో...

హైదరాబాద్, : రాజకీయాలలో ముఖ్యంగా కుటుంబాలునడిపే పార్టీలలో అంతర్గతంగా కుమ్ములాటలు చోటు చేసుకోవడం మనదేశంలో కొత్తేమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీ లో సంజయ్ గాంధీ వ్యవహార శైలి ఈ దేశ ప్రజలకు సుపరిచితమే. తమిళనాడులో డీఎంకే, ఉత్తర్ ప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలు.. అంతిమంగా అధికారం కోసం, అలవిమాలిన సంపాదన కోసం జరిగే పోరాటాలు ప్రాంతీయ కుటుంబ పార్టీల అసలు బాగోతాన్ని బయటపెడతాయి. ఇప్పుడు ఈ జాబితాలోకి భారత రాష్ట్ర సమితి కూడాచేరింది. 2014లో అధికారంలోకి వచ్చిన భారతరాష్ట్ర సమితి..తెలంగాణలో వ్యవస్థలను ఎంత నాశనంచేయాలోఅంత చేసింది. ప్రత్యర్థిపార్టీల ఎమ్మెల్యేలను అడ్డగోలుగా కొనేసింది. ప్రతిప క్షం అనేది లేకుండా చూసుకుంది. కాలేశ్వరం నుంచి మొదలుపెడితే గొర్రెల పంపిణీ వరకు ఇలా ప్రతి పథకంలోనూ అవినీతి జరిగిందని, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వినిపించాయి.



2వ పేజీలో...

వీధి కుక్కల బాధ్యత

## రాష్ట్రాలదే

- ఒక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే
- అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి
- వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే
- ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, : వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటుకు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది.

# ఇరాన్‌తో వ్యాపారం చేస్తే అమెరికా 'టారిఫ్' వాత

మొదటిపేజీ తరువాయి...



వాషింగ్టన్: ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడిని తీవ్రతరం చేశారు. ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలు కొనసాగించే ఏ దేశమైనా, అమెరికాతో చేసే వ్యాపారంపై 25 శాతం అదనపు టారిఫ్ (సుంకం) చెల్లించాల్సి ఉంటుందని సోమవారం సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌లో జరుగుతున్న ప్రజా నిరసనలపై అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెను మార్పులకు దారితీసేలా ఉంది. ఇరాన్‌కు ప్రధాన వాణిజ్య భాగస్వాములుగా ఉన్న భారత్, చైనా, టర్కీ, యూఏఈ వంటి దేశాలపై ఇది నేరుగా ప్రభావం చూపుతుంది. ::ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయి.. ఇవి అంతిమమైనవి:: అని తన cట్రూత్ సోషల్c వేదికగా ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, మానవతా దృక్పథంతో చేసే వాణిజ్యానికి ఏవైనా మినహాయింపులు ఉంటాయా? అనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు ఇరాన్‌లో నిరసనలు హింసాత్మకంగా మారుతున్నాయి. కొన్ని వారాలుగా జరుగుతున్న ఆందోళనల్లో భద్రతా దళాల కాల్పుల వల్ల సుమారు 648 మంది ప్రాణాలు కోల్పోయినట్లు నార్వేకు చెందిన హ్యూమన్ రైట్స్ సంస్థ వెల్లడించింది. దీనిపై అమెరికా సెనేటర్ లిండ్సే గ్రాహం స్పందిస్తూ.. ఇరాన్ నాయకత్వం cరెడ్ లైన్c దాటిందని, వారిపై నేరుగా సైనిక చర్య చేపట్టాలని ట్రంప్‌ను కోరారు. ఒకవైపు హెచ్చరికలు కొనసాగుతున్నా, సమస్య పరిష్కారానికి దౌత్యమే తమ మొదటి ప్రాధాన్యతని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు. ఇరాన్ అధికారులు చర్చల కోసం సంప్రదిస్తున్నారని, ప్రతిపక్ష నేతలతో కూడా తాము టచ్‌లో ఉన్నామని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరక్చీ కూడా అమెరికాతో కమ్యూనికేషన్ ఛానెల్స్ ఇంకా తెరిచే ఉన్నాయని, తాము ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు.

# రష్యాకు నెల రోజుల్లో మూడో గట్టి ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి...

2025 డిసెంబర్ చివరిలో దేశ కరెన్సీ cరియాల్c విలువ పతనం, అధిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి ఆర్థిక సమస్యలపై ప్రజాగ్రహం పెల్లుబికింది. అనతికాలంలోనే ఈ నిరసనలు రాజకీయ స్వరూపం సంతరించుకున్నాయి. దేశ సర్వోన్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ, అధ్యక్షుడు మసూద్ పెజేష్కియాన్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వారి పాలన అంతం కావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దేశంలోని 31 ప్రావిన్సుల్లోని 185 నగరాల్లో 574కు పైగా నిరసన ప్రదర్శనలు జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రభుత్వం ఈ ఆందోళనలను అత్యంత కఠినంగా అణచివేస్తోంది. జనవరి 8 నుంచి దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ కనెక్టివిటీని 1 స్థాయికి తగ్గించేసింది. భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో మరణించిన వారి సంఖ్యపై స్పష్టత లేదు. మానవ హక్కుల సంస్థల ప్రకారం మృతుల సంఖ్య 544 నుంచి 648 వరకు ఉండొచ్చని అంచనా వేస్తుండగా, వాస్తవ సంఖ్య వేలల్లో ఉండవచ్చని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు 10,680 మందికి పైగా అరెస్ట్ అయ్యారు. నిరసనకారులను cదేవుని శత్రువులుcగా అభివర్ణిస్తూ ప్రభుత్వం మరణశిక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇర్ఫాన్ సుల్తానీ అనే 26 ఏళ్ల యువకుడికి మరణశిక్ష విధించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఆందోళనల వెనుక అమెరికా, ఇజ్రాయెల్ వంటి విదేశీ శక్తుల కుట్ర ఉందని ఇరాన్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. పరిస్థితి అదుపులోనే ఉందని చెబుతూనే, మరోవైపు ఇస్లామిక్



రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ బలగాలను రంగంలోకి దించుతామని హెచ్చరించింది. ::ఇరాన్‌పై దాడి జరిగితే, ఆక్రమిత భూభాగాలు (ఇజ్రాయెల్), అమెరికా సైనిక స్థావరాలు, నౌకలే మా చట్టబద్ధమైన లక్ష్యం:: అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బేకర్ ఖలీబాఫ్ హెచ్చరించారు. ఇరాన్‌లో నెలకొన్న ఈ సంక్షోభం, దాని మిత్రదేశమైన రష్యాకు పెద్ద దెబ్బగా మారింది. గతంలో రష్యాకు కీలక మిత్రులుగా ఉన్న సిరియా అధ్యక్షుడు బషర్ అల్-అసద్ ప్రభుత్వం 2024 డిసెంబర్‌లో కూలిపోగా, వెనిజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను 2026 జనవరి 3న అమెరికా దళాలు బంధించి తీసుకుపోయాయి. ఇప్పుడు ఇరాన్‌లోనూ పాలన బలహీనపడటంతో, నెల రోజుల వ్యవధిలోనే రష్యా తన మూడో కీలక మిత్రుడిని కోల్పోయే ప్రమాదంలో పడింది. ఇది అమెరికా వ్యతిరేక కూటమిని మరింత బలహీనపరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం

మొదటిపేజీ తరువాయి...

ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేయగలిగాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించాం. పాకిస్థాన్ చిన్న తప్పు చేసినా.. భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా నాడు మేం పూర్తి సన్నద్ధంగా ఉన్నాం అని ఆర్మీ చీఫ్ నాటి పరిస్థితులను వివరించారు. అలాగే ఈశాన్య సరిహద్దులో పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయని, అయితే అప్రమత్తంగా ఉండటం కీలకమని వెల్లడించారు. చైనా సరిహద్దులోని భద్రత గురించి మాట్లాడుతూ.. భారత మోహరింపులు బలంగా ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటామని పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగానే ఉన్నా.. ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయన్నారు. ఇక వివాదాస్పద షక్సాగామ్ వ్యాలీలోని ప్రాంతం తమ దేశంలో భాగమేనని చైనా చేసిన వాదనను భారత్ మరోసారి తిప్పికొట్టింది. ఆ వ్యాలీ అప్పగింతకు సంబంధించి 1963లో పాకిస్థాన్, చైనా మధ్య జరిగిన ఒప్పందం చట్టవిరుద్ధమని జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. ఈ వివాదం పై స్పందించారు. 'షక్సాగామ్ వ్యాలీని చైనాకు అప్పగిస్తూ బీజింగ్‌తో పాకిస్థాన్ చేసుకున్న ఒప్పందం చెల్లదు. ఆ ప్రాంతంలో జరిగే ఏ కార్యకలాపాలను మేం గుర్తించబోం. చైనా-పాక్ ఆర్థిక కారిడార్ విషయానికొస్తే.. అది ఆ రెండు దేశాలు సంయుక్తంగా చేస్తోన్న చట్టవిరుద్ధమైన చర్యగానే మేం పరిగణిస్తాం' అని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. షక్సాగామ్ వ్యాలీ ప్రాంతంలో చైనా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈ నెల 9న భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

'పాకిస్థాన్-చైనా పేర్కొంటున్న 1963 నాటి సరిహద్దు ఒప్పందాన్ని మేం ఎప్పటికీ గుర్తించబోం. దీనిపై మా నిర్ణయంపై మారదు. షక్సాగామ్ వ్యాలీ మా దేశంలో భాగమే అని స్పష్టం చేసింది. దీనిపై చైనా స్పందిస్తూ.. భారత్‌పై అక్కసు వెళ్లగక్కింది. ఆ ప్రాంతం తమ దేశంలో భాగమేనని, అక్కడ తాము చేపడుతున్న అభివృద్ధి పనులపై భారత్ అభ్యంతరం చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. షక్సాగామ్ వ్యాలీ కీలకమైన కారకోరమ్ రహదారిలో ఉంది. స్వాతంత్ర్యం రాగానే పాకిస్థాన్ దీన్ని ఆక్రమించుకుంది. అనంతరం దీనికి చైనాకు ధారాదత్తం చేసింది. భారత్‌కు చెందిన ప్రాంతాన్ని ఆక్రమించుకుని మరొక దేశానికి ఇవ్వడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం విరుద్ధం. ఈ వ్యాలీని బీజింగ్‌కు అప్పగించడం ద్వారా పాకిస్థాన్‌తో చైనాకు రహదారి సౌకర్యం ఏర్పడింది. దీని మీదుగానే చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవాను బీజింగ్ నిర్మిస్తోంది.

# రేవంత్‌రెడ్డిది అహంకారమా.. అజ్ఞానమా..?



## దాసోజు శ్రవణ్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ట్రాఫిక్ చలాన్‌లను ఆటోడెబిట్ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాల నుంచి వసూలు చేయాలని సీఎం పోలీసులకు సూచించడంపై ఆయన మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి కనీస రాజ్యాంగ స్ఫూర్తి లేదు, అవగాహన లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి మాట అంటే ఆదేశమని, అలాంటి ఆదేశానికి చట్టబద్ధత, నియమనిబద్ధత ఉండాలని శ్రవణ్ చెప్పారు. సీఎం స్థాయి వ్యక్తి ఏదిపడితే అది మాట్లాడటం కరెక్టు కాదని, అలా మాట్లాడితే ఆ వ్యక్తి జోకర్‌గా మిగిలిపోతారని అన్నారు. రేవంత్‌రెడ్డి జోకర్‌లా ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదని, ఆయనది అహంకారమా, అజ్ఞానమా, అమాయకత్వమా..? తెలియదని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి ట్రాఫిక్ చలాన్‌లపై 50 శాతం డిస్కౌంట్ ఇస్తమని చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు నేరుగా బ్యాంకు ఖాతాల నుంచి ఆటోడెబిట్ ద్వారా చలాన్‌లను వసూలు చేయాలని సూచించడం దారుణమని అన్నారు. ఆటోడెబిట్ ద్వారా ట్రాఫిక్ చలాన్‌లను వసూలు చేయాలనే నిర్ణయంతో సీఎం.. విచ్చలవిడి అవినీతికి, దోపిడీకి తెరలేపారని ఆరోపించారు.

# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

మొదటిపేజీ తరువాయి...

హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక,ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాలనుంచి లక్షలాదిగాభక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్లు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్‌ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దాదాపు 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కరించారు.

# వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

మొదటిపేజీ తరువాయి...

ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారంపెట్టే వారి గురించి మాట్లాడుతూ.. మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లిపెంచుకోండి. వీధికుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం అని ధర్మాసనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా వీధికుక్కలదాడుల ఘటనలు పెరుగు తున్న నేపథ్యంలోగతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

# గులాబీ చిక్కుముళ్లు..

మొదటిపేజీ తరువాయి...




పార్టీలో అంతర్గత కుమ్ములాటలు కలిగించే డ్యామేజ్ మరొక ఎత్తు.వాస్తవానికి గులాబీ పార్టీలో ఈ స్థాయిలో అంతర్గతంగా కుమ్ములాటలు జరుగుతాయని ఎవరూ ఊహించలేదు. సాక్షాత్తు కెసిఆర్ కుమార్తె వ్యతిరేక స్వరాన్ని వినిపిస్తారని.. తన తండ్రి పరిపాలనను ఉదాహరణలతో వివరిస్తూ విమర్శిస్తారని ఎవరూ అంచనా వేయలేదు. కాళేశ్వరం ప్రయోజనం నెరవేరలేదని, పాలమూరు రంగారెడ్డి పథకాన్ని పండబెట్టారని, సామాజిక తెలంగాణ సహకారం కాలేదని ఇలా ప్రతి విషయంలోనూ కవిత విమర్శలు చేసుకుంటూ పోయారు. కొన్ని సందర్భాలలో లెక్కలతో సహా వివరించారు. ఒక రకంగా ఈ పనిని కాంగ్రెస్ చేయాల్సి ఉండేది. ఒక రకంగా బలమైన స్వరాన్ని వినిపించే ప్రయత్నం చేశారు కవిత.కవిత చేస్తున్న ఆరోపణల్లో నిజం లేకపోలేదు. కానీ 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నప్పుడు ఆమె ఏం చేశారు అనేది ఇక్కడ అసలైన ప్రశ్న. భారత రాష్ట్ర సమితి ఏర్పాటును వ్యతిరేకించానని చెప్పిన ఆమె.. పార్టీ ప్రారంభత్సవానికి ఢిల్లీ ఎందుకు వెళ్లినట్టు? 10 సంవత్సరాల కాలంలో తెలంగాణలో విధ్వంసం జరిగిందని చెబుతున్న ఆమె.. గతంలో బంగారు తెలంగాణ సాకారం అయిందని ఎందుకు చెబుతున్నట్టు.. లిక్కర్ కేసులో అడ్డంగా ఇరుక్కుపోయారు కాబట్టి.. కేసుల నుంచి తప్పించుకోవాలంటే ఆమె కెసిఆర్ కు వ్యతిరేకంగా వ్యవహరించాలి కాబట్టి.. అలానే చేస్తున్నారని గులాబీ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి రాజకీయాల లక్ష్యాలకు అనుగుణంగా ఆమె నడుచుకుంటున్నారని గులాబీ నేతలు మండిపడుతున్నారు.వాస్తవానికి తన పార్టీలో ఉన్నప్పుడు ప్రాధాన్యం దక్కలేదని పదేపదే ఆరోపిస్తున్న కవిత.. ఒకసారి ఎంపీ ఎలా అయ్యారు? మరోసారి ఎమ్మెల్సీ ఎలా అయ్యారు? సింగరేణిలో అధ్యక్షురాలిగా ఎలా ఉన్నారు? ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయని గులాబి పార్టీ నేతలు అంటున్నారు. అధికారం దూరంగానే కెసిఆర్ కు వ్యతిరేకంగా మాట్లాడటం సమంజసం కాదని ఆమెకు గుర్తుచేస్తున్నారు. మరోవైపు జాగృతి నేతలు స్పందిస్తున్న తీరు వేరే విధంగా ఉంది. కేటీఆర్ కూడా ఆమెకు ద్రోహం చేశారని.. కనీసం ఒక పని కూడా చేసుకునే అవకాశం కల్పించలేదని.. ఆమె భర్త ఫోన్ కూడా టాప్ చేశారని.. అలాంటప్పుడు ఆమె పార్టీలో ఎలా ఉంటారంటూ జాగృతి నేతలు చెబుతున్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో హరీష్ రావు అడ్డగోలుగా దోపిడీకి పాల్పడ్డారని.. అందువల్లే కవిత ఆయన టార్గెట్ చేస్తూ ఆరోపణలు చేస్తున్నారని జాగృతి నేతలు చెబుతున్నారు.. కవిత రాజకీయ ఎదుగుదలను తట్టుకోలేక ఆమెకు అడుగడుగునా అడ్డు పుల్లలు వేస్తున్నారని.. అందువల్లే కవిత ఈ స్థాయిలో స్పందిస్తున్నారని జాగృతి నేతలు అంటున్నారు.కవితకు, కెసిఆర్ కు మధ్యలో గ్యాప్ రావడానికి ప్రధాన కారణం హరీష్, సంతోష్ రావు అని జాగృతి నేతలు చెబుతున్నారు.

# భారతీయులకు జర్మనీ తీపి కబురు

మొదటిపేజీ తరువాయి...

భారతీయ విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు జర్మనీ ఉద్యోగ మార్కెట్‌లో సులభంగా కలిసిపోయేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఉన్నత విద్యారంగంలో భాగంగా ఐఐటీలు, జర్మనీ సాంకేతిక వర్సిటీల మధ్య అనుసంధానంపై ఇరు దేశాలు మొగ్గు చూపాయి. నూతన విద్యా విధానం (ఎన్ఈపీ) కింద

జర్మనీలోని ప్రముఖ విశ్వవిద్యాల యాలు తమ క్యాంపస్‌లను భారత్‌లో ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ ఆహ్వానించారు. భారతీయ నిపుణులు జర్మనీ ఆర్థిక వ్యవస్థకు అందిస్తున్న తోడ్పాటును ఈ సందర్భంగా మెర్స్ ప్రశంసించారు.

బుధవారం
జనవరి 14, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ఉల్లాసంగా, ఉత్సాహంగా ముగిసిన నేషనల్ యూత్ డే

### - అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:** స్వామి వివేకానంద జయంతి (నేషనల్ యూత్ డే) సందర్భంగా భద్రాచలం పట్టణం, భగవాన్ దాస్ కాలనీలో నిర్వహించిన అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2026 ( సీజన్ -3) ఉల్లాసంగా, ఉత్సాహభరితంగా ముగిసింది. మూడు రోజుల పాటు ప్రతిరోజూ అర్ధరాత్రి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 48 టీములు పాల్గొని క్రీడాభిమానులను అలరించాయి. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి -- అర్షద్ ు హరీష్‌రెండవ బహుమతి -- సుశాంత్ ు రాంబాబుమూడవ బహుమతి -- సాయి ు పండునాల్గవ బహుమతి -- మోషి ు యశ్వంత్‌గెలుచుకున్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే శ్రీ తెల్లం వెంకట్రావు గారు మాట్లాడుతూ, యువత క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకుంటూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా శారీరక--మానసిక ఆరోగ్యానికి, క్రమశిక్షణకు, స్నేహభావానికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల్లో ముందుకు సాగి దేశ ఔన్నత్యానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే పట్టణ పుర ప్రముఖులు శ్రీ పాకాల దుర్గాప్రసాద్ గారు మాట్లాడుతూ, ఇటీవల భద్రాచలంలో చోటు చేసుకుంటున్న దుస్సంఘటనలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా డిపో యూత్ విడుదల చేసిన "సేవ్ భద్రాచలం యూతు పోస్టర్ ద్వారా అందిస్తున్న సందేశం సమయోచితమని, యువతను సరికొత్త దిశలో నడిపించే ప్రయత్నంగా ఇది నిలుస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కుంజా ధర్మారావు, సెయింట్ పాల్స్ అబ్రహాం, ఎస్.కే. అజీమ్ ఖాన్, తోటమల్ల బాలయోగి, అల్లాడి వెంకటేశ్వర రావు, జనసేన రాంప్రసాద్, అడ్వకేట్ కార్తిక్, పాయం రవి వర్మ, ఉబ్బా వేణు, మోకాళ్ళ వెంకన్న, పడిగె నాగేశ్వరరావు, కొరసా చిన్నబాబు దొర, డిపో శ్రీను, లాయర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టోర్నమెంట్ నిర్వాహకులు, డిపో యూత్ సభ్యులు కుంజా సంతోష్, పందా అమృతరావు (అంబు), తాళ్ళ రమేష్, తాళ్ళ నాగరాజు, బోళ్ళ కృష్ణ, శీలం నాగరాజు, మున్నా, బత్తుల రమేష్, అనిల్, శాంత కుమార్, సున్నం వినోద్, తంబు, రాము, నరేందర్, బాలు, వినోద్, విజయ్, మల్లి, తాళ్ళ శివ, కణితి నవీన్, షేక్ మస్తాన్ వలి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.



# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



**దుబ్బాక,నమస్తే భారత్:** స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, భావితరాల వారికి ఆయన పోరాట ప్రతిమలు తెలియజేయాలని తిమ్మపూర్ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు అన్నారు. మంగళవారం రోజున వడ్డే ఓబన్న 219 వ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ లతో పాటు వడ్డెర సంఘము సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కుంచం శేఖర్ తో కలిసి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొని సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, శిస్తుల వసూళ్లకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని అన్నారు. భవన నిర్మాణాలకు అవసరమైన రాయి కొట్టడం ఒడ్డెర కులస్తుల జీవనోపాధి అని అన్నారు. కష్టార్జితంతోనే జీవనం సాగిస్తారని అన్నారు. ఆధునిక యోగంలో క్రషర్స్ రావడంతో జీవనోపాధి కష్టతరంగా మారిందని అన్నారు. ప్రభుత్వాలు ఒడ్డెర కులస్తులకు జీవనోపాధి కల్పించాలని కోరారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా "రక్తదాన శిబిరం"

### - రక్తదానమే అసలైన పునర్జన్మ: నీలి ప్రకాష్
### - గుండె ఆరోగ్యానికి రక్తదానం మేలు: జి. కిరణ్
### - 30 మంది రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:** ప్రపంచ ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద జన్మదినం (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా చర్లలో సేవా దృక్పథం వెల్లివిరిసింది మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్, 'మీకోసం మేమున్నాం' కమిటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ చర్ల హెల్పింగ్ హ్యాండ్స్ మరియు నితిక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం తలసేమియా, సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం చర్ల లోని రైతు వేదిక హాలు లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానమే అసలైన పునర్జన్మ: నీలి ప్రకాష్‌ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 'మీకోసం మేమున్నాం' సంస్థ అధ్యక్షులు నీలి ప్రకాష్ మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మను ప్రసాదించే శక్తి ఒక్క రక్తదానానికే ఉందని కొనియాడారు. "ప్రతి రక్తదాత ఒక ప్రాణదాత" అని ఆయన పేర్కొన్నారు. రక్త కొరత లేని సమాజమే లక్ష్యం: కొప్పుల మురళిమదర్ థెరిస్సా ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో గర్భిణీలు, తలసేమియా చిన్నారులు రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని చూసి ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. రక్తం అందక ఎవరూ మరణించకూడదన్నదే తమ లక్ష్యమని తెలిపారు. గుండె ఆరోగ్యానికి రక్తదానం మేలు: జి. కిరణ్‌లయన్స్ క్లబ్ అధ్యక్షులు జి. కిరణ్ మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల ఎదుటివారి ప్రాణాలు కాపాడటమే కాకుండా, దాతలకు గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో సుమారు 30 మంది యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. తలసేమియా బాధిత చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం అవసరమని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని నిర్వాహకులు కోరారు. రక్తదానం చేసిన వారికి ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సామ్యూల్, శ్రీకర్ వంశీ, నితిక ఫౌండేషన్ నిర్వాహకులు నిఖిల్, సౌజన్య, రెడ్ క్రాస్ టెక్నీషియన్ ఆదినారాయణ, భద్రాద్రి బ్లడ్ సెంటర్ టెక్నీషియన్ చందు, చింటు, సాయి కిరణ్, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి జనసేనపార్టీ సిద్ధం

### - ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ మాదిరెడ్డి దామోదర్ రెడ్డి





**వరంగల్ జనవరి13 (నమస్తే భారత్ ) :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనసేనపార్టీ పోటీ చేస్తుందని జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ మాదిరెడ్డి దామోదర్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్నీ మున్సిపాలిటీల్లో అభ్యర్థులు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు పార్టీ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకులతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న జనసేన పార్టీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతిబింబించేలా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రజలకు జవాబుదారీతనం కలిగిన పాలన అందించడమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని వ్యాఖ్యానించారు. గెలుపే లక్ష్యంగా జనసైనికులు పోరాటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అధినేతకు తెలంగాణ పట్ల, వరంగల్ చరిత్ర పట్ల అపార గౌరవం ఉందన్నారు. పార్టీ యువజన విభాగం రాష్ట్ర అడ్ హాక్ కమిటీ సభ్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాదె పృథ్వీ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ సంస్థాగతంగా బలోపేతమైందని, మున్సిపల్ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. యువత, మహిళలు, సామాన్య ప్రజల సమస్యలను ఎన్నికల అజెండాగా తీసుకుని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం అందించే అవకాశమని జనసేన పార్టీ ప్రజల మద్దతుతో విజయవంతంగా ముందుకు సాగుతుందని పార్టీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఆంజినేయులు గౌడ్, నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ శివకోటి యాదవ్,తూర్పు,పశ్చిమ పిఓసిలు గడ్డం రాకేష్,శేషాద్రి సందీప్, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సనత్ కుమార్, బర్ల శివ, ముస్కు రమేష్, కొలిపాక వంశీ కృష్ణ, ప్రదీప్,రవితేజ, ఎండీ అసిఫ్,బైరి వంశీ, తాళ్లపెల్లి బాలు గౌడ్,జన్ను ప్రవీణ్, సంతోష్,ఓర్సు రాజేందర్, డేవిడ్, స్వర్గం హరిదర్, కొల్లూరి అనుదీప్,షేక్ ఆన్సర్, ఇల్లందుల రాజు, జీవన్ తదితరులు పాల్గొన్నారు

# ఖానాపురం సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా మాడ్రాజు వెంకన్న



**ఖానాపురం జనవరి13 (నమస్తే భారత్ ) :** నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం గ్రామపంచాయతీ అవరణలో మంగళవారం జరిగిన సర్పంచ్ ల సమావేశంలో ఖానాపురం మండల సర్పంచ్ ల సంఘం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచ్ ల అధ్యక్షులుగా మాడ్రాజు వెంకన్న (ధర్మరావుపేట) , ఉపాధ్యక్షులు గొంది సుజాత (మంగళావారిపేట) ,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ (ఖానాపురం ) ,సహాయ కార్యదర్శి అబోతు శ్రీలత (మనుబోతులగడ్డ ) , కోశాధికారి బాదరబోయిన నరేష్ (చిలుకమ్మనగర్ ) , ముఖ్య సలహాదారులు బాదావత్ జ్యోతి (మంగళావారిపేట) , బానోత్ వీరన్న (భద్రుతండా ) , కార్యనిర్వహక సభ్యులు లకావత్ వసంత (కొడ్తిమాట్ తండా) , కూస విమల (అయోధ్యనగర్ ) లు ఎన్నికయ్యారు.



# ఐటీసీ వారి నూతన సంవత్సర డైరీలు అందజేత

### - భద్రాద్రి ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు
### - రావులపల్లి చేతుల మీదుగా క్లబ్ సభ్యులకు

**నమస్తే భారత్** భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:పరిధిలోని భద్రాద్రి ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ సొసైటీ (సభ్యులు) జర్నలిస్టులకు ఐటీసీ వారి సహకారంతో అందించిన నూతన సంవత్సర డైరీలను మంగళవారం క్లబ్ అధ్యక్షులు రావులపల్లి తిరుపతయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మంచి చెడులను సేకరించి సమాచారాన్ని వార్త రూపంలోకి మార్చి , ప్రజలకు అర్థమయ్యేలా అందించే వారే జర్నలిస్టులని అన్నారు. అటువంటి జర్నలిస్టుల సేవలను గుర్తించి నూతన సంవత్సర డైరీలు అందించినందుకు ఐటీసీ కంపెనీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పూస శ్రీను , వసంతరావు , ఎంవిఆర్ నాయుడు , వెంకట్రావు , అంబోజి రామ్ , దేసు కార్తీక్ , చదరవాడ సూరి , దాసరి సాంబశివరావు , అగ్నిపర్తి వెంకట్ , టి.సాయికుమార్ , పి.ప్రసాద్ , డి.మహేష్ , మాలోత్ వేణు , వంశీ తదితరులు పాల్గొన్నారు.



# గృహ జ్యోతి లబ్ధిదారులకు ప్రభుత్వ గ్రీటింగ్స్

**ఖానాపురం జనవరి13 ( నమస్తే భారత్ ) :** నూతన ఆంగ్ల సంవత్సర ,సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వం తరుపున తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గ్రీటింగ్ తెలిపే పత్రాలను ఖానాపురం మండల కేంద్రంలో గృహ జ్యోతి లబ్ధిదారులకు విద్యుత్ శాఖ అధికారులు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. లేఖ సారంశం ఇలా ఉంది....మన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా, గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు మీ కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మీరు వాడిన విద్యుత్ బిల్లును ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థలకు చెల్లిస్తోంది. ఇప్పుడు విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువు, ఆరోగ్యం మరియు కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. మీ కుటుంబంతో పాటు రాష్ట్రంలోని 52,82,498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ధి పొందుతున్నాయి. ఈ పథకం ప్రారంభం నుండి నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు రూ. 3,593 కోట్లు ప్రభుత్వం పూర్తిగా భరించి లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు నేరుగా చెల్లించింది. ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా, ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. ఈ సంక్రాంతి పండుగను మీరు మీ కుటుంబ సభ్యులు మరింత ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరుతూ...మీ... భట్టి విక్రమార్క మల్లు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి .ఇంటింటికి తిరుగుతూ శుభాకాంక్షలు తెలుతున్న కార్యక్రమంలో టీజీ ఎన్ పిడీసీఎల్ డీఈ ,ఏఈ మంగమ్మ , ఎల్ ఎం నాగయ్య ,ఏఎల్ ఎం రజాక్ తదితరులు పాల్గోన్నారు.



# నాయకత్వానికి నిదర్శనంగా సేవకు సంకల్పంగా ప్రజలతో అనుబంధం

**దుబ్బాక, నమస్తే భారత్:** దుబ్బాక పర్యటన సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కలిసి ధర్మాజీపేటలో దుబ్బాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. లిఅనంతరం ధర్మాజీపేట 7, 8, 9 వార్డుల అభివృద్ధి పనుల కోసం ఒక్కో వార్డుకు 50 లక్షల రూపాయల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు నర్మేట యేసురెడ్డి, వనం రమేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రమేష్ గౌడ్, రేకులకుంట డైరెక్టర్ బాస మధు, గట్టు శ్రీకాంత్, జనగామ విజయ్ కుమార్, బురాని మధు, ఆసిరిపతి నాగబాబు, ఆసిరిపతి రాజు, చింతల కుమార్, గట్టు ప్రశాంత్, బత్తుల రాకేష్, బురాని నరేందర్, బత్తుల దినేష్, కనికి నవీన్, కాజీ పురం భాను, కాస్తి అఖిల్, తలారి భూపాల్, ద్యాగల విజయ్ తదితరులు పాల్గొన్నారులి



# రాగంపేటలో మహిళలకు ముగ్గుల పోటీలు

**ఖానాపురం జనవరి 13 ( నమస్తే భారత్ ) :** ఖానాపురం మండలం రాగంపేటలో గ్రామ సర్పంచ్ ఎలగందుల రాజు అద్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో అద్వైత ,పంచాయతీ కార్యదర్శి మాలాతి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి కొలగాని స్వాతి- హిమశ్రీ ,రెండో బహుమతి జోలం శ్రీజ -గొడ్డేటి సుప్రజ ,మూడో బహుమతి కొలగాని మౌనిక-శ్రీ హర్షిత , కన్సలేన్సీ బహుమతి వాడికా రవళి లు గెలుపొందారు. ఈసందర్భంగా విజేతలను పలువురు అభినందించారు.



# మానుకోట ఉప సర్పంచ్ పోరం ఉప అధ్యక్షులుగా కొత్త ఉపేందర్

**నమస్తే భరత్,డోర్నకల్.** మహబూబాబాద్ జిల్లా ఉప సర్పంచ్ పోరం ఉప అధ్యక్షులుగా కొత్త ఉపేందర్, ను ఏకగ్రీవంగా ఎన్నికైన ట్లు మహబూబాబాద్ జిల్లా ఉప సర్పంచ్ పోరం అధ్యక్షులు రామనబోయిన రాజు, ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్ సంఘం అధ్యక్షుడు లావుడ్య రాములు నాయక్, అదేశాల మేరకు, మహబూబాబాద్ జిల్లా ఉప సర్పంచ్ పోరం ఉప అధ్యక్షులుగా కొత్త ఉపేందర్, ను ఎన్నుకున్నామని చెప్పారు.. డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామంలో ఇటివలే జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి మొదటి వార్డు, లో కొత్త ఉపేందర్ విజయం సాధించారు.. విద్యావంతుడు సమస్యలపై అవగాహన ఉన్న నాయకులు, అందరితో స్నేహపూర్వకంగా కలిసిపోయే తత్వం ఉన్న ఉపేందర్, మహబూబాబాద్ జిల్లా ఉప సర్పంచ్ పోరం ఉప అధ్యక్షులుగా అని విధాలుగా అర్హలు అని రాజు చెప్పారు..



# భూమి ఏడుస్తోంది: మానవాళికి తుది హెచ్చరిక

## గ్రహం ఒక సంక్షోభ దశకు చేరుకున్నందున ఒక అత్యవసర పిలుపు
## ఇది ఇకపై పర్యావరణ సమస్య మాత్రమే కాదు
## ఇది ఇకపై సుదూర భవిష్యత్తు ఆందోళన కాదు
## ఇది మన కళ్ళ ముందు విస్తరిస్తున్న ప్రపంచ అత్యవసర పరిస్థితి

ఖండాలు మరియు మహాసముద్రాలలో, భూమి స్పష్టమైన సంకేతాలను పంపుతోంది – ఉధృతమైన వేడిగాలులు, వినాశకరమైన వరదలు, అదుపు చేయలేని కార్చిచ్చులు, కరుగుతున్న హిమానీనదాలు, పెరుగుతున్న సముద్రాలు మరియు కూలిపోతున్న పర్యావరణ వ్యవస్థల ద్వారా. ఇవి వివిక్త సంఘటనలు కావు. అవి ఒకదానితో ఒకటి అనుసంధానించబడిన హెచ్చరికలు.వేలాది సంవత్సరాలుగా, ఈ గ్రహం నిశ్శబ్దంగా మరియు ఉదారంగా జీవరాశిని పోషించింది. అది మానవాళికి స్వచ్ఛమైన గాలి, మంచి నీరు, సారవంతమైన నేల, అడవులు, మహాసముద్రాలు మరియు స్థిరమైన వాతావరణాన్ని అందించింది. భూమి అనుమతించడం వలనే నాగరికత అభివృద్ధి చెందింది.ఈ రోజు, ఆ సమతుల్యత దెబ్బతింటోంది.మరియు దానికి కారణం స్పష్టంగా ఉంది.ఈ సంక్షోభం ప్రకృతి వల్ల కలగలేదు.ఈ సంక్షోభం మన వల్లే కలిగింది.జ్వరంతో కొట్టుమిట్టాడుతున్న గ్రహం పారిశ్రామిక యుగం ముందు కాలం నుండి భూమి యొక్క సగటు ఉష్ణోగ్రత ఇప్పటికే 1.1లీజ కంటే ఎక్కువ పెరిగిందని ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు నిర్ధారించారు. కాగితంపై, ఈ సంఖ్య తక్కువగా కనిపిస్తుంది. వాస్తవానికి, ఇది విపత్తు.ఈ పెరుగుదల ఇప్పటికే వీటికి దారితీసింది:ప్రతి సంవత్సరం వేలాది మంది ప్రాణాలను బలిగొన్న ప్రాణాంతకమైన వేడిగాలులుసహస్రాబ్దాలుగా గడ్డకట్టిన హిమానీనదాలు వేగంగా కరుగుతున్నాయికొన్ని ప్రాంతాలలో తీవ్రమైన కరువులు మరియు మరికొన్ని ప్రాంతాలలో విపత్తు వరదలుపంట వైఫల్యాలు, ఆహార అభద్రత మరియు పెరుగుతున్న ఆకలిరికార్డు బద్దలు కొట్టే కార్చిచ్చుల ద్వారా అడవులు బూడిదగా మారుతున్నాయిమానవ శరీరం వలెనే ఈ గ్రహం కూడా ప్రమాదకరమైన జ్వరంతో బాధపడుతోంది.అయినప్పటికీ, కారణాన్ని తగ్గించడానికి బదులుగా, మానవత్వం వేడిని పెంచుతూనే ఉంది.మనల్ని ఒకసారి రక్షించిన ఆకాశం ఇప్పుడు ఉక్కిరిబిక్కిరి అవుతోందిభూమి యొక్క వాతావరణం ప్రాణాలను రక్షించడానికి రూపొందించబడింది. నేడు, అది ఓవర్‌లోడ్ చేయబడింది.ప్రతిరోజూ, మానవ కార్యకలాపాలు అపారమైన మొత్తంలో కార్బన్ డయాక్సైడ్ మరియు మీథేన్‌ను గాలిలోకి పంపుతాయి:పరిశ్రమలు మరియు విద్యుత్ ప్లాంట్లు కాల్చే శిలాజ ఇంధనాలులక్షలాది వాహనాల నుండి వెలువడే వ్యర్థాలుభారీ స్థాయిలో అటవీ నిర్మూలన ప్రకృతి కార్బన్ శోషకాలను తొలగిస్తుందిఇపారిశ్రామిక వ్యవసాయం మరియు పశువుల ఉద్గారాలుకార్బన్ డయాక్సైడ్ స్థాయిలు ఇప్పుడు నమోదైన మానవ చరిత్రలో అత్యధికంగా ఉన్నాయి. మీథేన్ – చాలా శక్తివంతమైన ఉష్ణ-బంధి వాయువు – వేగంగా పెరుగుతోంది.ఫలితంగా, వాతావరణం ఒకప్పుడు చేసినట్లుగా ప్రవర్తించదు. వర్షపాత నమూనాలు వక్రీకరించబడతాయి. తుఫానులు తీవ్రమవుతాయి. కరువులు తీవ్రమవుతాయి. వేడి భరించలేనిదిగా మారుతుంది.ప్రకృతి మానవాళిని శిక్షించడం లేదు.ప్రకృతి మానవాళిని శిక్షించడం లేదు.ప్రకృతి మానవ చర్యలకు ప్రతిస్పందిస్తోంది.ఉప్పొంగుతున్న మహాసముద్రాలు, మునిగిపోతున్న ప్రాణులుప్రపంచంలోని హిమానీనదాలు అపూర్వమైన వేగంతో కరిగిపోతున్నాయి. మహాసముద్రాలు వేడెక్కుతున్న కొద్దీ అవి విస్తరిస్తున్నాయి. సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి.పరిణామాలు ఇప్పటికే కనిపిస్తున్నాయి:తరచూ వరదలను ఎదుర్కొంటున్న తీరప్రాంత నగరాలుచిన్న ద్వీప దేశాలు నెమ్మదిగా కనుమరుగవుతున్నాయిఉప్పునీరు మంచినీటి సరఫరాలను కలుషితం చేస్తోందిజీవనోపాధి కోల్పోతున్న మత్స్యకార సంఘాలులక్షలాది మంది వాతావరణ వలసదారులుగా మారుతున్నారుఇది భవిష్యత్ తరాలకు అంచనా కాదు.ఇది ఇప్పుడు జరుగుతోంది.నిశ్శబ్ద విలుప్తతమానవులు విధానాల గురించి చర్చించుకుంటుండగా, లెక్కలేనన్ని జాతులు నిశ్శబ్దంగా కనుమరుగవుతున్నాయి.జంతువులు, పక్షులు, కీటకాలు మరియు సముద్ర జీవులు నిరసన వ్యక్తం చేయలేవు. అవి న్యాయాన్ని కోరలేవు. అవి అంతరించిపోతాయి.లాభం కోసం అడవులు నాశనం చేయబడతాయిఅభివృద్ధి కోసం ఆవాసాలు తుడిచివేయబడతాయిప్లాస్టిక్ మరియు రసాయనాలతో మహాసముద్రాలు




కలుషితమవుతాయిమొత్తం జాతులు శాశ్వతంగా నాశనమవుతాయిప్రతి విలుప్తత జీవితాన్ని నిలబెట్టే సహజ సమతుల్యతను బలహీనపరుస్తుంది.మరియు ఆ సమతుల్యత కుప్పకూలినప్పుడు, మానవత్వం తప్పించుకోబడదు.చివరి అడవి పడిపోయినప్పుడు మరియు చివరి జాతి అదృశ్యమైనప్పుడు, కోల్పోయిన దానిని ఏ సంపద లేదా సాంకేతికత భర్తీ చేయదు.మన ఆహార వ్యవస్థ గురించిన అసహ్యకరమైన నిజంఆధునిక ఆహార ఉత్పత్తిలో ఎదుర్కోవడానికి అత్యంత కష్టమైన వాస్తవాలలో ఒకటి ఉంది.పారిశ్రామిక పశుసంవర్ధకం పర్యావరణ విధ్వంసానికి గణనీయంగా దోహదపడుతుంది:పశుగ్రాసాన్ని పెంచడానికి భారీ అటవీ నిర్మూలనపశువుల నుండి అధిక మీథేన్ ఉద్గారాలుఅధిక నీటి వినియోగంనేల మరియు నీటి వనరుల తీవ్రమైన కాలుష్యంవిస్తృతంగా ఉన్న జంతువుల బాధఇది వ్యక్తులను నిందించడం గురించి కాదు. ఇది ప్రభావాన్ని అర్థం చేసుకోవడం గురించి.మాంసాహార వినియోగాన్ని తగ్గించడం – పాక్షికంగా కూడా – వీటిని చేయగలదు:గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడంఅడవులు మరియు జీవవైవిధ్యాన్ని సంరక్షించడంనీటిని సంరక్షించడంకాలుష్యాన్ని తగ్గించడంమరింత కరుణ మరియు స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించడంమొక్కల ఆధారిత ఆహారం వైపు మళ్లడం అనేది కేవలం ఆహార ఎంపిక మాత్రమే కాదు – ఇది ఒక వ్యక్తి తీసుకోగల అత్యంత ప్రభావవంతమైన వాతావరణ చర్యలలో ఒకటి.దురాశ తగ్గి కరుణ పెరిగినప్పుడు, గ్రహం నయం కావడం ప్రారంభమవుతుంది.మనం విఫలమైతే ఏమి జరుగుతుంది?మానవత్వం ప్రస్తుత మార్గంలోనే కొనసాగితే, శాస్త్రవేత్తలు తీవ్ర పరిణామాల గురించి హెచ్చరిస్తున్నారు:సముద్రాల ఉప్పెన కారణంగా మొత్తం నగరాలు నాశనమవు తాయిదీర్ఘకాలిక ఆహార కొరతతాగునీటి కొరత పెరుగుతోంది వాతావరణ వైపరీత్యాల వల్ల లక్షలాది మంది నిరాశ్రయు లయ్యారుభూమి, ఆహారం మరియు నీటి కోసం పెరిగిన ఘర్షణలుఇది అతిశయోక్తి కాదు.ఇది శాస్త్రీయ వాస్తవికత.ఆశ మిగిలి ఉంది --- కానీ కాలం గడిచిపోతోందినష్టం జరిగినప్పటికీ, భూమిని కాపాడటంలో వెనుకబడి లేదు.కానీ కిటికీ మూసుకుపోతోంది. ప్రభుత్వాలు ఏమి చేయాలిశిలాజ ఇంధనాల నుండి త్వరగా దూరంగా వెళ్లండిఅడవులు, మహాసముద్రాలు మరియు వన్యప్రాణులను రక్షించండిపునరుత్పాదక శక్తిలో భారీగా పెట్టుబడి పెట్టండికఠినమైన పర్యావరణ చట్టాలను అమలు చేయండిపౌరులు ఏమి చేయగలరువిద్యుత్ మరియు నీటిని ఆదా చేయండిప్లాస్టిక్ మరియు అనవసరమైన వినియోగాన్ని తగ్గించండిప్రజా రవాణా, నడక లేదా సైకిల్‌ను ఉపయోగించండిచెట్లను నాటండి మరియు రక్షించండిపర్యావరణ బాధ్యత గురించి మాట్లాడండిమరిన్ని మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎంచుకోండిప్రతి చర్య లెక్కించబడుతుంది.ప్రతి ఎంపిక ముఖ్యమైనది.మానవాళికి చివరి సందేశంభూమి మనుగడ సాగించడానికి మానవుల అవసరం లేదు.కానీ మానవులు భూమి లేకుండా మనుగడ సాగించలేరు.ఈ క్షణం మన వారసత్వాన్ని నిర్వచిస్తుంది – మనం సౌలభ్యం లేదా బాధ్యత, దురాశ లేదా కరుణ, విధ్వంసం లేదా రక్షణను ఎంచుకున్నామా.గ్రహం ఇప్పటికీ కోలుకోగలదు.కానీ నిర్ణయం ఇప్పుడే తీసుకోవాలి.భూమిని రక్షించడం ఇకపై ఐచ్ఛికం కాదు.ఇది మన నైతిక విధి.?? చర్య తీసుకోవలసిన సమయం ఈరోజే.

# సోలిపూర్ గతంలో 11వ,వార్డు ప్రస్తుత 5వ వార్డును ఎస్సిలకు కేటాయించాలి

### సోలిపూర్ 5వ వార్డు నివాసి టీఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు సింగపాగ జంగయ్య మాదిగ
### షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకరన్న కి విజ్ఞప్తి

**షాద్ నగర్ జనవరి13,నమస్తే భారత్:**సింగపాగ జంగయ్య మాదిగ మాట్లాడుతూ షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ 5,వ వార్డును ఎస్సి లకు కేటాయించి సోలిపూర్ 5వ వార్డు అభివృద్ధికి సహకరించాలని షాద్ నగర్ శాసనసభ్యులు, మరియు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకరన్న నీ కోరుతూ గతంలో సోలిపూర్ గ్రామం చిల్కమర్రి గ్రామ పంచాయతీలో పరిధిలోని ఉండెను 1995 వ సంవత్సరంలో సోలిపూర్ గ్రామ పంచాయతీగా ఏర్పడిన తర్వాత (1) మొదటి సారి జనరల్ స్థానంలో రిజర్వేషన్ అయిన బీసీనే సర్పంచ్ అయ్యారు (2) రెండవసారి ఎస్సీ మహిళకు రిజర్వేషన్ అయి పదవులో ఉన్నారు (3) మూడవసారి జనరల్ స్థానంలో రిజర్వేషన్ అయిన బీసీలే ఒకే సామజిక వర్గానికే చెందినవారు సర్పంచ్ ఉప సర్పంచ్ పదవులను



అనుభవించిన తర్వాత కొందరు సోలిపూర్ రాజకీయ స్వార్థపరులు సోలిపూర్ గ్రామ యువకులను రాజకీయంగా ఎదగనీయకుండా షాద్ నగర్ మున్సిపాలిటీలో విలీనియం చేసినా తర్వాత రెండుసార్లు ఎస్టీలైన స్థానికేతరులకే బిఆరెస్ పార్టీ టికెట్టు కేటాయించి మద్దతు తెలపడంతో సోలిపూర్ గ్రామాన్ని మురికి కుపంగా మార్చి 20 సంవత్సరాల వెనక్కి నెట్టేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని సోలిపూర్ గతంలో 11 వ వార్డుగా ఉన్నప్పుడు డంపింగ్ యార్డు ఉన్నదని తెలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టినట్టుగా కనుక ఈసారైన స్థానికులైన ఎస్సీలకే రిజర్వేషన్ అమలయ్యేలాగ చేసీ పార్టీ టికెట్టు కూడా కేటాయించేలా ప్రత్యేక చొరవ చూపాలని కోరుతూ సోలిపూర్ 5వ వార్డు అభివృద్ధికి మీ సహాయ సహకారాలు అందించాలని సోలిపూర్ 5వ వార్డు ప్రజలు కోరుచున్నాము.

# నేటి నుండి ప్రారంభమైన బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల దరఖాస్తులు

### - ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించిన బిజెపి పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్

**షాదనగర్ జనవరి13,నమస్తే భారత్:** త్వరలో జరగబోయే షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసేందుకు షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ఆసక్తిగల నాయకులు దరఖాస్తు చేసుకోవచ్చని భారతీయ జనతా పార్టీ షాద్నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్ తెలిపారు. మంగళవారం నుండి ప్రారంభమైన ఈ దరఖాస్తుల ప్రక్రియ ఈనెల 16 వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలనే ప్రధాన లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ సైనికులు పనిచేస్తారని వెల్లడించారు.ఈ దరఖాస్తులను జనవరి 13, 14, 15 తేదీలలో (మూడు రోజుల పాటు) స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సీఎస్కే కాలనీ, విల్లా నెంబర్ 670, భారతీయ



జనతా పార్టీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయదలచిన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలనే లక్ష్యంతో పార్టీ ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ఈ నిర్ణయం ఎంపీ డి.కె. అరుణమ్మ, మార్గదర్శకత్వంలో తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని సేవాభావంతో ముందుకు వచ్చే అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ముఖ ద్వారాలు గ్రామాల గౌరవాన్ని పెంచుతాయి



### - మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
### - షాద్ నగర్ మున్సిపాలిటీ సోలిపూర్ గ్రామం నూతన ముఖద్వారాన్ని ప్రారంభించిన అంజయ్య యాదవ్
### - తన తండ్రి జ్ఞాపకార్థం ముఖ ద్వారం ఏర్పాటుచేసిన చీపిరి రమేష్ యాదవ్

**షాద్ నగర్ జనవరి13,నమస్తే భారత్** :గ్రామాలకు, పట్టణాలకు ఉండే ప్రధాన ముఖద్వారాలు ఆ గ్రామం, పట్టణం యొక్క గౌరవాన్ని పెంచడంతోపాటు సంస్కృతిని చాటుతాయని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ మున్సిపాలిటీ సోలిపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు చీపిరి రమేష్ యాదవ్, వారి సోదరులు తన తండ్రి అంజయ్య జ్ఞాపకార్థం నూతనంగా ఏర్పాటుచేసిన ముఖ ద్వారాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ముఖ ద్వారాలు ఆ గ్రామం, పట్టణం యొక్క సంస్కృతి సంప్రదాయాలను ప్రతిభంభిస్తాయని, అదేవిధంగా భద్రతా ప్రామాణికాలకు అండగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. గ్రామానికి ప్రత్యేక ఆకర్షణ కలిగించే విధంగా స్వాగతతోరణం ఏర్పాటు చేయడం హార్షదాయకమని ఈ సందర్భంగాచీపిరి రమేష్ యాదవ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగయ్య గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ చైర్మన్ నరేందర్, పట్టణ అధ్యక్షులు నటరాజ్, మాజీ సర్పంచ్ అశోక్, నాయకులు వెంకటేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, రవి యాదవ్, చిన్న యాదగిరి నరేందర్, పొచమోని నందు యాదవ్, చందు నాయక్, నర్సింలు యాదవ్, సింగపగా వెంకటేష్, సింగపాక కుమార్, సింగపాక యాదయ్య, పాత్లావత్ సోమ్లా నాయక్, మోహన్ నాయక్, రాము యాదవ్, మహేష్ యాదవ్, పవన్ యాదవ్, పి.జంగయ్య, శేఖర్ యాదవ్, కృష్ణయ్య, రాములు, అంజయ్య, యాదయ్య యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, హారిష్ రెడ్డి, పి.యాదగిరి,కుమారి శ్రీను, గ్రామస్థులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అందరికి నమస్కారం






జగిత్యాల జిల్లా శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం 5 గంటల సమయంలో, "ూతీతీఅజవ ూాఅజవ" అనే ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం ప్రారంభించడమైనది, ఇటి కార్యక్రమాన్ని ఉద్దేశించి కోరుట్ల సిఐ బి సురేష్ బాబు గారు మాట్లాడుతూ కోరుట్ల మండలంలోని టౌన్ మరియు రూరల్ ఏరియాలో యాక్సిడెంట్ తగ్గించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై వారు పోలీసులు తెలియజేస్తున్న సలహాలు సూచనలను తప్పకుండా పాటిస్తూ మరియు డిఫెన్స్ డ్రైవింగ్ సూచనల గురించి తెలుసుకొని మరియు బైక్ పైన వెళ్లేవారు ప్రతి ఒక్కరు హెల్మెట్ మరియు కార్లులో ప్రయాణించే వారు ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్ మరియు తాగి వాహనాలు నడపొద్దునేసి ఓవర్ స్పీడ్ తో వాహనాలు నడపవద్దని, యువతను ఉద్దేశించి తగిన సూచనలను ఇవ్వడం జరిగింది ఇటి కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డిటి మరియు ఆర్య గారు మరియు మీడియా మిత్రులు సుమారు 200 మంది యువకులు పాల్గొన్నారు. ఇట్లు ఎం చిరంజీవిఎస్ఐ పోలీస్ కోరుట్ల

# తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు గ్రంథలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర

### - అందరికీ సకల శుభాలు కలగాలి
### - రాష్ట్ర ప్రజలందరికి సంక్రాంతి
### - శుభాకాంక్షలు తెలిపిన తుగ్గలి నాగేంద్ర

**తుగ్గలి జనవరి 13,(నమస్తే భారత్)**తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి సకల శుభాలు అందించాలని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మరియు గ్రంథలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని మంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి అన్నదాతలు పాడి పంటలు,భోగ భాగ్యాలు,సిరి సంపదలతో తుల తూగాలని, అందరి కుటుంబాలలో ఆనందం వెల్లివిరియాలని రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్న తుగ్గలి నాగేంద్ర, ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై, రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిపై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.



బుధవారం
జనవరి 14, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# కన్నీరు తెప్పిస్తున్న రొయ్యలు



ఏలూరు, : ఇన్నాళ్లు కాసుల వర్షం కురిపించిన రొయ్యల పెంపకం నేడు కన్నీరు తెప్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో రొయ్యల పెంపకం దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంతో పాటు మరొక వైపు రొయ్యల పెంపకం ఖర్చులు విపరీతంగా పెరిగి పోవడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలకు మాత్రం వారి సమస్యలు పట్టడం లేదు. ఎగుమతులు ప్రస్తుతం పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నాయి. అమెరికా, యూరప్ దేశాలు రొయ్యలపై ఎక్కువ పన్నులు వేసేయడంతో చాలా ఆర్డర్లు రద్దయిపోయాయి. ఈ కారణంగా రాష్ట్రానికి దాదాపు ఇరవై ఐదు కోట్ల రూపాయల మేరకు నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు. రొయ్యల పెంపకంలో వినియోగించే ఫీడ్, వినియోగించే మందులు, విద్యుత్తు ఛార్జీలతో ఖర్చు తడిసి మోపెడవుతుంది. తీరా రొయ్యల పంట చేతికి వచ్చేసరికి గిట్టుబాటు ధర లభించడం లేదు. గత కొన్ని రోజులుగా ఎగుమతులు నిలిచిపోయాయి. ఆంధ్రప్రదేశ్ లో ఉత్పత్తి అయ్యే రొయ్యలకు విదేశాల్లో విపరీతమైన డిమాండ్ ఉండేది. కానీ అన్ని దేశాలు రొయ్యల ఎగుమతులపై పన్నులు పెంచడంతో దిగుమతులపై ప్రభావం పడింది. దీంతో దేశీయ మార్కెట్ లో రొయ్యలను విక్రయిస్తుండటంతో ధరలు కిందకు పడిపోయాయి. రొయ్యలు ధరలు భారీగా పడిపోవడంతో పెట్టుబడులు తిరిగి రావడం లేదని రైతులు వాపోతున్నారు. కొంతమంది రైతులు అప్పుల్లో క రుకుపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో రొయ్య పిల్లలను సరఫరా చేసే హేచరీస్, ప్రాసెసింగ్ యూనిట్లు క డా తమ ఉత్పత్తులను తగ్గించుకున్నాయి. రొయ్యల కు డిమాండ్ తగ్గిపోవడంతో ఆ ప్రభావం రవాణా, పోర్టు వంటి వాటిపై క డా పడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని, రొయ్యలకు సరైన గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రైతులకు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వాలని, ఫీడ్, మందులు సబ్సిడీ ప్రాతిపదికన అందించాలని కోరుతున్నారు.

# అవినాష్ రెడ్డికి ఉచ్చు..



కడప, : వివేకానంద కేసు కొత్త మలుపు తిరుగుతోందా? ఈ కేసు దర్యాప్తు మళ్లీ మొదటికి వస్తుందా? అవినాష్‌రెడ్డికి కష్టాలు పొంచి ఉన్నాయా? సుప్రీంకోర్టు తీర్పుతో సునీత మళ్లీ పిటీషన్ దాఖలు చేసేందుకు రంగం సిద్ధమైంది. కింది కోర్టు టైమ్ బాండ్ విధించి ఈసారి విచారణకు ఆదేశిస్తుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు మళ్లీ మొదటికి వచ్చినట్టు కనిపిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సునీత రెండు వారాల్లో పూర్తి వివరాలతో సీబీఐ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఆమె పిటిషన్ దాఖలు చేసిన 8 వారాల్లోపు ట్రయల్ కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించనుంది. సునీత ప్రస్తావించబోయే అంశాలు బట్టి మళ్లీ సీబీఐ దర్యాప్తు కొనసాగించాలా? లేదా అనేది ఆధారపడి ఉంటుంది. ఒకవేళ న్యాయస్థానం సీబీఐ విచారణకు ఆదేశిస్తే అవినాష్‌రెడ్డి ఇబ్బందులు తప్పవని అంటున్నారు. ఈసారి అరెస్టు నుంచి ఆయన్ని ఎవరూ కాపాడలేరని అంటున్నారు. సునీత బాధిత కుటుంబం కావడంతో ఆమెకు అనుక లంగా తీర్పు రావచ్చని సునీత మద్దతుదారుల మాట. వివేకానంద కేసులో మళ్లీ సీబీఐ దర్యాప్తు అవసరమా? లేదా అన్నదానిపై క్లారిటీ ఇచ్చారు. సుప్రీంకోర్టులో సీబీఐ వివరణ ఇచ్చిం ది. న్యాయస్థానం ఆదేశిస్తే విచారణ చేసేందుకు తాము సిద్ధమేనని తెలిపింది. సునీత పిటిషన్‌పై మెరిట్స్ ఆధారంగా విచారించి నిర్ణయాన్ని వెల్లడిస్తామని పేర్కొంది న్యాయస్థానం. ఈ క్రమంలో సునీత తరపు న్యాయవాది సిద్ధార్థలుథ్రా తన వాదనలు వినిపించారు. న్యాయస్థానానికి అందజేశారు. నిందితులకు బెయిల్ రద్దుతోపాటు మళ్లీ దర్యాప్తు కోరుతున్నట్లు అడ్వకేట్ వివరించారు. ఈ క్రమంలో సునీత లాయర్‌కు న్యాయమూర్తి పలు ప్రశ్నలు సంధించారు. మీ అప్లికేషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు ముందుకు సాగదన్నారు. ట్రయల్ పూర్తి కావడానికి దశాబ్దం పడుతుందని వ్యాఖ్యానించారు. ఈ కేసు విచారణ ఆరునెలల్లో ముగిస్తే తాము ఏదో ఒకటి ఆలోచిస్తామన్నారు. చివరకు ఈ కేసు దర్యాప్తు సాగాలా? వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే అధికారం మళ్లీ సీబీఐ కోర్టుకి అప్పగించింది. పిటిషన్ వేయడానికి రెండువారాలు, దానిపై నిర్ణయం చెప్పడానికి న్యాయస్థానానికి ఎనిమిది వారాలు గడువు ఇచ్చింది సుప్రీంకోర్టు. దీని తర్వాత అవినాష్ రెడ్డితోపాటు పలువురు నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై అప్పుడు విచారణ చేస్తామని పేర్కొంది

# ఈవీఎంలలో ‍స్వర్థుల కలర్ ఫోటోలు

న్యూఢిల్లీ, : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు)పై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీఎంలపై ఇప్పటి వరక పార్టీ గుర్తులు మాత్రమే ఉండేవి. ఇక, గుర్తులతో పాటు పోటీచేసే ‍స్వర్థుల కలర్ ఫోటోలను క డా ఉంచనున్నట్టు తెలిపింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈవీఎం బ్యాలెట్లపై కలర్ ఫోటోలను ముద్రించడం వల్ల ఓటర్లకు మరింత స్పష్టం వస్తుందని పేర్కొంది. ఈ కొత్త నిబంధనలు త్వరలోనే జరగనున్న బిహార్ శాసనసభ ఎన్నికల నుంచే అమల్లోకి వస్తాయని తెలిపింది. ఈసీ ప్రకారం.. ఓటర్లకు స్పష్టంగా కనిపించేలా ఈవీఎంల పై ‍స్వర్థుల కలర్ ఫోటోను ఉంచనున్నారు. ‘ఎన్నికల ప్రక్రియలను మరింత సులభతరం, పారదర్శకం కోసం, ఓటర్ల సౌలభ్యాన్ని మరింత పెంచడానికి గత 6 నెలల్లో తీసుకున్న 28 సంస్కరణల సరసన ఇది నిలుస్తుంది’ అని ఈసీ తన ప్రకటనలో వెల్లడించింది. ఈవీఎంలపై పోటీచేసే ‍స్వర్థుల సీరియల్ నెంబర్లు, పేర్లు ఒకే రకమైన ఫాంట్ టైప్‌లో, పెద్ద అక్షరాలలో ముద్రించనున్నారు. తద్వారా ఓటర్లు సులభంగా చదవగలిగేలా ఉంటుంది. అలాగే, ఈవీఎం బ్యాలెట్ 70 జీఎస్ఎం పేపర్‌పై ముద్రించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం పింక్ కలర్ పేపర్, ఈ అప్‌గ్రేడ్ చేసిన బ్యాలెట్ పేపర్లు బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో మొదలవుతుందని ఈసీ స్పష్టం చేసిందికాగా, ఈవీఎంలపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తున్నారని, బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసి.. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అంతేకాదు, బీజేపీకి ఈసీ అనుక లంగా వ్యవహరిస్తోందని, పలు రాష్ట్రాల ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనేది విపక్షాల వాదన. దీనిపై రాహుల్ గాంధీ బిహార్‌లో ‘ఓటు చోరీ యాత్ర’ చేపట్టిన విషయం తెలిసిందే. మరోవైపు, బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై దుమారం రేగుతోంది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టవిరుద్ధమని నిర్ధారణ అయితే..ఇదే సమయంలో ఓటర్ నమోదుకు ఆధార్ కార్డును క డా 12వ పత్రంగా తీసుకోవాలని క డా కోర్టు స్పష్టం చేసింది. వచ్చే నెల 7న ఈ అంశంపై చివర విచారణ జరిపి, కేసును ముగిస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ అంశంపై తాము ఇచ్చే తీర్పు దేశం మొత్తానికి వర్తిస్తుందని తేల్చిచెప్పింది.

# కోమటిరెడ్డి ఆగని దూకుడు



నల్గొండ, : మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దూకుడు ఆగేటట్లు కనిపించడం లేదు. ఆయన ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నప్పటికీ పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదు. చూసీ చూడనట్లు, వినీ విననట్లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకత్వం వ్యవహరిస్తుండటంతో ఆయన మరింతగా పార్టీకి తలనొప్పిగా తయారయ్యారన్నది పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న మాట. మంత్రివర్గంలో స్థానం దక్కే అవకాశం లేదని తెలిసినప్పటి నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీని డ్యామేజీ చేస్తూ పలు రకమైన వ్యాఖ్యలు చేశారు. అయినా సరే పార్టీ క్రమశిక్షణ సంఘం కానీ, పీసీసీ కాని ఏమీ వినపడనట్లు మాత్రమే వ్యవహరిస్తుంది. చిన్నా చితకా నేతలతో పాటు కొందరి ముఖ్యమైన నేతలకు నోటీసులు ఇచ్చే క్రమశిక్షణ సంఘం తమకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని చెప్పడం విడ్డూరంగా అనిపిస్తుంది. పత్రికల్లో పతాక శీర్షికల్లోనూ, సోషల్ మీడియాలోనూ అవి కనిపిస్తున్నప్పటికీ తమకు తెలియదని క్రమశిక్షణ సంఘం బుకాయిస్తుందని పార్టీ నేతలే చెబుతున్నారు. ఇక మరొకవైపు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ క డా తమకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని, క్రమశిక్షణ సంఘం దృష్టికి వస్తే దానిని పరిశీలించవచ్చని అభిప్రాయపడ్డారు. దీంతో ఎవరికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీపైన, ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి పైన వ్యతిరేకంగా చేసే వ్యాఖ్యలను మాత్రం పట్టించుకోవడం లేదన్న అభిప్రాయం అందరిలో వ్యక్తమవుతుంది. తాజాగా కోమటిరెడ్డి మరోసారి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యానించారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లడుతూ నిరుద్యోగ యువత ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేయడం సహేతుకమైనదేనని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మ్యానిఫేస్టో లో చెప్పిన దానిని అనుసరించి ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. అంతేకాదు..గ్రూప్ 1 అవకతవకలపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానిని క డా అన్నారు. దీంతో టీజీపీఎస్సీ అవకతవకలు జరగలేదని చెబుతుంటే, ప్రభుత్వంలోని పెద్దలు క డా పరీక్షలు సజావుగాజరిగాయని చెబుతున్న నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు మరోసారి కాక పుట్టిస్తున్నాయి. కానీ కాంగ్రెస్ హైకమాండ్ మాత్రం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఈసారి క డా ఉండకపోవచ్చు.

# కవితతో భేటీ నేరమేనా

హైదరాబాద్ : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత వ్యవహారం బీఆర్ఎస్ నేతల్లో ఆందోళన కలిగిస్తోందన్న చర్చ జరుగుతోంది. తండ్రి కేసీఆర్కు రాసిన లేఖ లీక్..తర్వాత పరిణామాలతో కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ఇక సొంతంగా రాజకీయం చేయాలని కవిత భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే ఆమె జాగృతి పేరుతో యాక్టివిటీని స్పీడప్ చేసేందుకు ప్లాన్చేసుకుంటున్నారు. త్వరలోనే తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చి..వచ్చే ఎన్నికల నాటికి గ్రౌండ్లోకి దిగాలని కవిత భావిస్తున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఈ క్రమంలో నే బీఆర్ఎస్తో పాటు ఇతర పార్టీల నేతలను, తెలంగాణ ఉద్యమంలో పని చేసిన పరువురు ప్రముఖులను జాగృతిలోకి ఆహ్వానిస్తున్నారట కవిత. అయితే కవిత ఆహ్వానానికి పెద్దగా స్పందన రావడం లేదని తెలుస్తోంది. కవితను ఎవరు ఏ పనిమీద కలిసినా వాళ్లు తెలంగాణ జాగృతిలో చేరిపోయేందుకే కవితను కలిశారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఏదైనా కార్యక్రమానికి ఇన్వైట్ చేయడానికైనా..లేదా ఏదో అంశం మీద చర్చించడానికి అయినా సరే కవితను కలిస్తే చాలు.. వాళ్లు జాగృతిలో చేరిపోతున్నారనో.. లేదంటే త్వరలోనే చేరబోతున్నారనో టాక్ బయలుదెరుతోంది. తాజాగా జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు పి.విష్ణువర్ధన్ రెడ్డి విషయమే ఇందుకు నిదర్శనంగా చెబుతున్నారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా కవితను ఆహ్వానించేం దుకు విష్ణువర్ధన్ రెడ్డి ఆమె నివాసానికి వెళ్లి కలిశారు. శరన్నవరాత్రుల కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. అయితే విష్ణువర్ధన్ రెడ్డి కవిత నివాసానికి అలా వెళ్లాడో లేదో..ఇలా మీడియాలో సోషల్ మీడియాలో విష్ణువర్ధన్ రెడ్డి తెలంగాణ జాగృతిలో చేరిపోతున్నారని, త్వరలో జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన జాగృతి తరపున పోటీ చేయబోతున్నట్లు ప్రచారం మొదలైంది. ఇది బీఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్ అంటూ ఓ సెక్షన్ వార్తను స్ప్రెడ్ చేసేసింది. తాను కవిత నివాసం నుంచి బయటకు రాగానే ఈ విషయం తెలుసుకున్న విష్ణువర్ధన్ రెడ్డి నిజంగానే షాక్ తిన్నారట. అక్కడి నుంచి నేరుగా తెలంగాణ భవన్కు చేరుకున్న విష్ణువర్ధన్ రెడ్డి..తాను బీఆర్ఎస్ను వదిలే ప్రసక్తే లేదని, కేటీఆర్ వెంటే తన ప్రయాణం అని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.



# సిటీలో కేబుల్ కష్టాలు

హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలో నెల రోజులుగా ఇంటర్నెట్, కేబుల్, టెలిఫోన్ సేవలు తీవ్ర అంతరాయాన్ని ఎదుర్కొంటున్నాయి. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్స్‌ను అధికారులు కత్తిరించడంతో ఈ సమస్య తలెత్తింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేలాడే తీగలను తొలగించాలనే ఉద్దేశంతో తీసుకున్న చర్యలు, ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల సచివాలయం వంటి కీలక సంస్థల నుంచి సామాన్య పౌరుల వరకు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ స్తంభాలపై సుమారు 2 వేల కిలోమీటర్ల పొడవైన ఇంటర్నెట్, కేబుల్ టీవీ, మరియు టెలిఫోన్ కేబుల్స్ ఉన్నాయి. ఈ కేబుల్స్ నగర జీవనానికి అత్యవసరమైనవి. అయితే, వేలాడే తీగలు వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని, ఇటీవల రామాంతాపూర్‌లో జరిగిన ప్రమాదం వంటి సంఘటనలు జరుగుతున్నాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీని పరిష్కారంగా, కోర్టు ఆదేశాలతో అధికారులు కేబుల్స్‌ను తొలగిస్తున్నారు. కానీ, ఈ చర్యలు సమస్యను పరిష్కరించడానికి బదులు, సచివాలయం వంటి కీలక ప్రాంతాల్లో సేవల నిలిచిపోవడానికి దారితీశాయి. వర్క్ ఫ్రం హోం ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, మరియు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేసే క్రమంలో అధికారులు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. కేబుల్స్‌ను నిర్వహించే ఆపరేటర్లు లేదా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లపై చర్యలు తీసుకోవడానికి బదులు, అధికారులు కేబుల్స్‌ను నేరుగా కత్తిరించడం ద్వారా ప్రజలకు సేవలను ఆపేస్తున్నారు. ఇది ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తోంది. టీవీ ప్రసారాలు నిలిచిపోవడం, ఫోన్ సేవలు అందుబాటులో లేకపోవడం, మరియు ఆన్‌లైన్ తరగతులకు అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ చర్యలు చిన్న వ్యాపారాలను మూతపడే పరిస్థితికి తీసుకొస్తున్నాయి. ఇంటర్నెట్, టెలికమ్యూనికేషన్ సేవలు నీటి, విద్యుత్ వంటి ప్రాథమిక అవసరాలుగా మారాయి. చట్టప్రకారం, బిల్లులు చెల్లించే ప్రజలకు ఈ సేవలు అందించడం సర్వీస్ ప్రొవైడర్ల బాధ్యత. అయితే, అధికారుల నిర్ణయాలు ఈ ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో సుప్రీం కోర్టు క డా ఇంటర్నెట్ సేవలను అంతరాయం కలిగించడం ప్రజల హక్కుల ఉల్లంఘనగా పరిగణించింది. ఈ సమస్యకు పరిష్కారంగా, అధికారులు కేబుల్ నిర్వాహకులు, సర్వీస్ ప్రొవైడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. వేలాడే తీగల సమస్యను పరిష్కరించడానికి కేబుల్స్‌ను సరిగ్గా నిర్వహించేలా నిబంధనలు అమలు చేయాలి, కానీ సేవలను నిలిపివేయడం సరైన పరిష్కారం కాదు.

# గ్రేట్ నికోబార్ రచ్చ

న్యూఢిల్లీ, : భారతదేశం ఇండో పసిఫిక్ ప్రాంతంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి గ్రేట్ నికోబార్ దీవిలో రూ.72 వేల కోట్లతో భారీ ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రణాళిక దేశ ఆర్థిక, రక్షణ అవసరాలను తీర్చడమే కాకుండా, చైనా విస్తరణకు చెక్ పెట్టే వ్యూహం అని కేంద్రం చెబుతోంది. అయితే, ప్రతిపక్షాలు, పర్యావరణవాదులు దీన్ని ఆదివాసీ సంస్కృతులకు, జీవవైవిధ్యానికి ముప్పుగా చూస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత తాజాగా రాసిన ఆర్టికల్‌తో ఈ వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. 2021లో ప్రారంభమైన ఈ ప్రణాళిక, నిథ్థి ఆయోగ్ 2022లో ఆమోదించింది. అండమాన్ నికోబార్ ఇంటిగ్రేటెడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏఎన్ఐఐడీసీవో) ద్వారా అమలు చేస్తున్న దీని ప్రధాన భాగాలు ఇంటర్నేషనల్ కంటైనర్ ట్రాన్‌షిప్‌మెంట్ టెర్మినల్ (ఐసీటీటీ), అంతర్జాతీయ విమానాశ్రయం, 450 మెగావాట్ గ్యాస్ ? సోలార్ ఎనర్జీ ప్లాంట్, 16వేల హెక్టార్లలో మెగా టౌన్‌షిప్. గలతీ బేలో జనాభా తక్కువగా ఉన్న ప్రదేశంలో ఐసీటీటీ నిర్మాణం, 2050 నాటికి 6.5 లక్షల మంది నివాసం ఉంటారని ప్రభుత్వం చెబుతోంది. ఇది హాంకాంగ్ మోడల్‌పై ఆధారపడి, కొలంబో, పోర్ట్ క్లాంగ్‌లతో సమాన దూరంలో ఉండటం వల్ల వాణిజ్యానికి అనుక లం. 2027?28 నాటికి మొదటి దశ పూర్తి చేయాలని లక్ష్యం, 2025 జూలైలో ఎన్‌జీటీకి నివేదిక సమర్పించారు. గ్రేట్ నికోబార్ మలాక్కా స్ట్రెయిట్ ప్రవేశ ద్వారానికి సమీపంలో (సిక్స్ డిగ్రీ చానల్), ప్రపంచ వాణిజ్యంలో 30?40% రవాణా జరిగే ప్రాంతం. చైనా 80% చమురు దిగుమతులు ఇక్కడి ద్వారా జరుగుతాయి, బంగాళాఖాతం, హిందూ మహాసముద్రంలో ప్రభావం పెంచుకోవడానికి ‘స్ట్రింగ్ ఆఫ్ పెరల్స్’ వ్యూహంలో భాగంగా హమ్బంటోటా ( లంక), చిట్టాగాంగ్ (బంగ్లాదేశ్), క్యాక్కుయుక్?వ్యూ (మయన్మార్), కోకో ఐలాండ్స్‌లో మిలిటరీ స్థావరాలు నిర్మిస్తోంది. ఇండోనేషియాలో సుందా, లాంబోక్ స్ట్రెయిట్‌ల సమీపంలో చైనా నౌకాస్థావరాలు ఏర్పాటు చేస్తోంది. ఈ నేపథ్యంలో, గ్రేట్ నికోబార్‌లో డీప్ సీపోర్ట్, డ్యూయల్?యూజ్ విమానాశ్రయం (సివిల్?డిఫెన్స్) నిర్మించడం భారత్‌కు మలాక్కా సందిపై పట్టు దొరుకుతుంది. విశాఖపట్నం ఏకైక తూర్పు నావల్ బేస్‌పై ఒత్తిడి తగ్గుతుంది, ఫిజీ, జపాన్‌తో కనెక్టివిటీ పెరుగుతుంది. ‘నెక్లెస్ ఆఫ్ డైమండ్స్’గా అండమాన్?నికోబార్‌ను చూస్తూ, ఈ ప్రాజెక్టు భారత్ ‘ఆక్ట్ ఈస్ట్’ పాలసీ, ఏజీఏఆర్ డాక్ట్రిన్‌కు బలం. ఇప్పటికే బాజ్ నావల్ ఎయిర్ స్టేషన్ ఉంది,

ఇది చైనా ప్రభావానికి ప్రతివ్యూహంగా పనిచేస్తుంది. 900 చదరపు కి.మీ. విస్తీర్ణంలో రెండు జాతీయ పార్కులు (క్యాంప్‌బెల్ బే, గలతీ) ఉన్న దీవి, 800కి పైగా వృక్ష జాతులు, నికోబార్ మెగాపోడ్ పక్షి, లెదర్‌బ్యాక్ తాబేళ్లు, మొసళ్లు ఇక్కడ జీవిస్తాయి. ప్రాజెక్టు 15% అడవులను(8.5 లక్షల నుంచి 58 లక్షల వృక్షాలు) నరికితే, కోరల్ రీఫ్‌లు, మెరైన్ ఎకోసిస్టమ్ దెబ్బతింటాయి. డ్రిల్లింగ్, ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణాన్ని దెబ్బతీస్తాయి, పక్షులు, జంతువుల వలసలు ఆటంకపడతాయి. షాంపెన్ (పీవీజీటీ, 200?300 మంది), నికోబారీస్ తెగలు (1,761 మంది) జీవనోపాధి అడవులపై ఆధారపడి ఉంది. 2004 భూకంపం తర్వాత నికోబారీస్ గ్రామాలు క లిపోయి, తిరిగి స్థిరపడాలని ఆశలు పెట్టుకున్నారు, కానీ ప్రాజెక్టు భూములు ఆ ప్రాంతాల్లోనే ఉన్నాయి

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# హైదరాబాద్, వరంగల్ లో రూకో ఆయిల్ యూనిట్లు

వరంగల్, : మీరు రోజూ వంటలో వాడే నూనె ఒకసారి వేయించడానికి వాడాక దాన్ని ఏం చేస్తారు పారబోస్తారా లేక పదేపదే వాడుతుంటారా పదే పదే వాడితే అనారోగ్య సమస్యలు.. పారబోయాలంటే మనసు ఒప్పుకోదు. ఇకపై ఆ టెన్షన్ లేదు. పూరీలు వేయించిన నూనెతో లారీలు నడుస్తాయి.. బజ్జీలు, వడలు చేసిన నూనెతో బస్సులు, బైకులు వడివడిగా పరుగులు పెడతాయి. అదెలా అనుకుంటున్నారా... నమ్మలేకపోతున్నారా నిజమండీ బాబు! ఇదేదో కట్టుకథ కాదు... ప్రజల ఆరోగ్యాన్ని కాపాడి, దేశానికి ఇంధన భద్రతను అందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం చేపట్టిన ఒక అద్భుతమైన ఉద్యమం. ఆహార భద్రత సంస్థ ప్రవేశపెట్టిన ఈ వినూత్న కార్యక్రమం వెనుక ఉన్న అద్భుతమైన సైన్స్, దాని వల్ల మనకు కలిగే లాభాలు ఏంటో తెలుసుకుంటే మీరు ఖచ్చితంగా ఆశ్చర్యపోతారు.ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు, ఇంధన భద్రతను పెంచే లక్ష్యంతో ఈఘాంఎ చేపట్టిన వినూత్న కార్యక్రమమే 'ఖీజఅూ' రుకో అంటే.. ఒకసారి వాడి, పదేపదే వినియోగానికి పనికిరాని వంట నూనెను సేకరించి, దానిని బయోడీజిల్‌గా మార్చ టం. ఈ 'ఈట్ రైట్' పథకాన్ని ట్రిపుల్ 'ఇ' నినాదంతో సమర్థవం తంగా అమలు చేస్తోంది.ఒకసారి వేడి చేసిన నూనెను పదేపదే వంట కోసం వాడితే, అందులో టోటల్ పోలార్ కాంపౌండ్స్ అనే విష పదార్థాలు అధికమవుతాయి. నిబంధనల ప్రకారం.. నూనెలో టీపీసీ స్థాయి 25 శాతం దాటితే అది వినియోగానికి అనర్హం. ఇలాంటి నూనెను వాడటం వల్ల ప్రజల్లో అధిక రక్తపోటు , కాలేయ వ్యాధులు, గుండె జబ్బులు, అల్జీమర్స్,చివరికి క్యాన్సర్‌లవంటితీవ్ర అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ఉందని శాస్త్రీయ అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.ఈ దుష్ప్రభావాలను నియంత్రించేందుకు, వాడేసిన నూనెను ఆహార

## వాడేసిన నూనెతో డీజిల్

సరఫరా గొలుసు నుంచి శాశ్వతంగా తొలగించే లక్ష్యంతో 2018లో 'రుకో' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది ప్రస్తుతం దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో అమలులో ఉంది. తెలంగాణలో 'రుకో' కార్యక్రమంపై ఇటీవల కాలంలో అవగాహన పెరుగుతోంది. వైద్యారోగ్యశాఖ పరిధిలోని ఆహార భద్రత తనిఖీ విభాగం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ఏజెన్సీలను నియమించారు. హైదరాబాద్‌లో దాదాపు 500 రెస్టారెంట్ల నుంచి వేల లీటర్ల వాడిన నూనెను సేకరించి బయోడీజిల్ ప్లాంట్లకు తరలిస్తున్నారు.ప్రస్తుతానికి హైదరాబాద్, వరంగల్ ప్రాంతాల్లో రెండు నుంచి మూడు బయోడీజిల్ పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ పథకంలో రెస్టారెంట్లు, ఇతర ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు లాభం క డా ఉ ంది. లైసెన్స్‌డ్ ఏజెన్సీలు వాడిన నూనెను రెస్టారెంట్ల నుంచి లీటరుకు రూ.65 చొప్పున చెల్లించి కొనుగోలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఏజెన్సీ నిర్వాహకుడు ఫణీంద్రగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. కనీసం 50 లీటర్ల నూనె ఉంటే ఏజెన్సీ వారే వచ్చి తీసుకువెళతారు.ఆరోగ్యాన్ని కాపాడటం, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడం, విలువైన ఇంధనాన్ని ఉత్పత్తి చేయడం అనే త్రిముఖ లక్ష్యాలతో 'రుకో' ఒక అద్భుతమైన కార్యక్రమంగా నిలుస్తోంది. హైదరాబాద్‌లోని రెస్టారెంట్ల వారు ఈ పథకంలో చేరడానికి జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారి భానును 83283 78502 నంబరులో సంప్రదించవచ్చునని ఫణీంద్రగౌడ్ తెలిపారు.

# సైబర్ ఉచ్చులో చదువుకున్నవాళ్లే ఎక్కువ



హైదరాబాద్, ,: హైదరబాద్ మియాపూర్‌కు చెందిన 40 ఏళ్ల ఐటీ ఉద్యోగి, ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఓ యాడ్ ద్వారా ట్రేడింగ్ స్కామ్‌కు గురై 38.62 లక్షలు కోల్పోయాడు. వ్యాపారంలో 1.3 కోట్లు లాభాలుగా చూపించినా, అతని ఖాతాలో జమయిన మొత్తం కేవలం 200 మాత్రమే. ఈ కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.బాధితుడు మొదట ఓ వాట్సాప్ గ్రూప్‌లో చేరాడు. ఈ గ్రూప్‌లో "ప్రియా శర్మ"గా తాను పరిచయం చేసుకున్న యువతి అతనికి ట్రేడింగ్ గురించీ, అధిక లాభాలు పొందే పద్ధతుల గురించీ వివరించింది. ఆమె అతనికి "యాఐ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ" అనే యాప్ ఉపయోగించమని సూచించింది. దీనివల్ల బ్లాక్ ట్రేడ్స్, అప్పర్ సర్క్యూట్ స్టాక్స్ వంటి విషయాల్లో మోహపూరితమైన వ్యూహాలతో అతన్ని పెట్టుబడి పెట్టించేందుకు ప్రోత్సహించిందివాట్సాప్ గ్రూప్‌లో వేరే సభ్యుల ద్వారా ఇచ్చిన టెస్ట్‌మోనియల్స్, స్క్రీన్‌షాట్‌లతో ఆకర్షితుడైన బాధితుడు తొలుత 50,000 పెట్టుబడి పెట్టి, తరువాత నెమ్మదిగా పెంచుతూ మొత్తం 14.87 లక్షలు పెట్టాడు. మొత్తంగా అతను తన ఖాతా మరియు భార్య ఖాతా ద్వారా 38.62 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశాడు.ట్రేడింగ్ జరుగుతున్న సమయంలో ప్రియా అతనికి 1 కోటి లాభాలు వచ్చాయని చెప్పింది. కానీ, ఆ మొత్తాన్ని వెనక్కి తీసుకునేందుకు ముందు, 18 లక్షలు ట్యాక్స్ క్లీయరెన్స్ పేరుతో డిమాండ్ చేసింది. బాధితుడు ఈ మొత్తం తన లాభాల నుంచి తీసుకోమని అడిగినప్పుడు, ఆమె దానికి అంగీకరించకుండా.. ట్యాక్స్‌ను వేరుగా చెల్లించాల్సిం దేనని చెప్పింది.ఇంకొక సంఘటనలో, హైదరాబాద్‌కు చెందిన 55 ఏళ్ల వ్యక్తిని ఇండియామార్ట్ అనే వాణిజ్య వెబ్‌సైట్‌లో ట్రాన్స్మిషన్ లైన్‌టూల్స్ కోసం వెతుకుతున్న సమయంలో, మోసగాళ్లు 1,17,646కు మోసగించారు. ఎంటర్‌ప్రైజెస్ అనే పేరుతో పర్సనల్ జాయింట్ అకౌంట్‌కు చెందినట్లుగా తమను పరిచయం చేసుకున్నారు. బాధితుడికి ఫోన్లో మాట్లాడి పర్చేజ్ ఆర్డర్ పంపించారు.ఏప్రిల్ 5న 1,17,646 చెల్లింపును బాధితుడు చేశాడు. అయితే అప్పటి నుంచి అతనికి ఎటువంటి సరుకు రాలేదు. ఫాలో అప్‌లో, మోసగాళ్లు వాట్సాప్ ద్వారా మరిన్ని నకిలీ రసీదులు, షిప్పింగ్ డాక్యుమెంట్లు పంపించారు.సిటీ సైబర్ క్రైమ్ ఏసీపీ శివ మారుతి మాట్లాడుతూ, "బాధితుల ఫిర్యాదుల ఆధారంగా మోసగాళ్లను గుర్తించే పనిలో ఉన్నాం" అన్నారు. ఇలాంటి నేరు జరిగినప్పుడు వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయాల్సిందిగా పోలీసులు సూచిస్తున్నారు

# టచ్ మీ నాట్ గా పవన్

గుంటూరు,: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజకీయాలను బాగానే అలవర్చుకున్నారు. టచ్ మి నాట్ గా ఉ ండటానికి అనేక కారణాలున్నాయంటున్నారు. ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితి కనుచూపు మేరలో బాగుపడే అవకాశం కనిపించడం లేదు. అప్పులు చేయాలి. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేయాలన్నా, నాలుగేళ్ల పాటు కొనసాగించాలన్నా చాలా కష్టమే. ఇప్పుడు సహకరించినట్లు కేంద్ర ప్రభుత్వం భవిష్యత్ లో సహకరించే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే దాని పరిమితులు దానికి ఉంటాయి. ఎన్నికల సమయం దగ్గర పడే కొద్దీ మరింత టైట్ చేసే అవకాశం కేంద్రంలో కనిపిస్తుంది. తనపరిమితమవుతూ.. అందుకే పవన్ కల్యాణ్ ప్రతి విషయంలో పూనుకుని తిరగకుండా తన శాఖకే పరిమితమవ్వాలని నిర్ణయించుకున్నారు. క టమి ప్రభుత్వమని అంటున్నా అది పూర్తిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడానికే వదిలేశారు. అంటే మంచి జరిగినా, చెడు జరిగినా అది చంద్రబాబు నాయుడు ఖాతాలోకే వెళుతుంది. అమరావతి విషయాన్ని తీసుకుంటే ఇంత నిధులు పెట్టి ఎందుకు ఖర్చు చేయడం అన్న ప్రశ్న జనసేనానిలోనూ ఉంది. కానీ అదే అమరావతి సక్సెస్ అయితే అదే సంపద సృష్టించే కేంద్రంగా మారితే అందుకే ఆయన ప్రతి విషయంలో మౌనం పాటించినట్లే రాజధాని అమరావతి నిర్మాణం విషయంలోనూ మౌనంగా ఉండాలని నిర్ణయించారట. మళ్లీ భూసేకరణపై... ఇటీవల చంద్రబాబు నాయుడు అమరావతి రైతులతో సమావేశమై మరో నలభై నాలుగు వేల ఎకరాల సమీకరణను చేయాలని, గ్రీన్ కోర్ ఎయిర్ పోర్టుతో పాటు అనేక వాటికి భూమి అవసరమని ఆయన రైతులతో చెప్పారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తొలుత సేకరించిన 33 వేల ఎకరాలే ఎందుకని ప్రశ్నించిన పవన్ కల్యాణ్ దానికి తోడు నలభై నాలుగు వేల ఎకరాలు సేకరించాలన్న చంద్రబాబు నిర్ణయాన్ని క డా తప్పుపట్టలేదు. అలాగే బహిరంగంగా సమర్థించలేదంటు న్నారు. మనకు



సంబంధం లేని విషయంగా ఆయన వ్యవహరి స్తున్నట్లే కనపడుతుంది. భవిష్యత్ లో బూమ్ రాంగ్ అయినా తాను సమర్థించలేదని చెప్పుకోవడానికి వీలవుతుందని సైలెంట్ గా ఉ న్నారనిపిస్తుంది. . ఎంత సింహాచలం ఘటనపై... ఒక్క అమరావతి మాత్రమే కాదు.. ఏ ఘటన జరిగినా పెద్దగా ఆయన స్పందించడం లేదు. తిరుమలలో తొక్కిసలాట జరిగినప్పుడు అక్కడకు వెళ్లి ఊగిపోయిన పవన్ కల్యాణ్ నిన్న సింహాచలంలో గోడక లి ఏడుగురు మరణిస్తే అక్కడకు వెళ్లకపోవడానికి క డా కారణమదే అంటున్నారు. తాను అక్కడకు వెళితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడాల్సి వస్తుందని, అందుకే అక్కడకు వెళ్లకుండా కామ్ గా ఉండి జరిగిన ఘటనను మాత్రం ఖండించారు. విచారాన్ని వెలిబుచ్చారు. పైగా హోంమంత్రి వంగలపూడి అనితను క డా అక్కడ ఘటన జరిగిన తర్వాత తీసుకున్న చర్యలపై ప్రశంసిస్తూ ట్వీట్ చేశారు. దీన్ని బట్టి పవన్ కల్యాణ్ కొంత దూరంగా ఉంటూనే పరిస్థితిని బట్టి తన మూవ్ అవ్వాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుందని పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు.

# సిటిజన్ కానిస్టేబుల్స్...

హైదరాబాద్: రాంగ్‌రూట్‌లో వెళ్తే ట్రాఫిక్ పోలీస్ ఫోటో కొట్టి ఫైన్ వేయడం మనకు తెలిసిన విషయమే. అయితే ఎక్కడైనా ట్రాఫిక్ పోలీస్ లేదని తెలిస్తే మాత్రం వాహనదారులు మొత్తం ఇష్టం వచ్చినట్లు వెళ్తూ ఉంటారు. రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు కారణమైన వారిని మనం నిత్యం చూస్తూనే ఉంటాం. అందుకే ఇప్పుడు ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువచ్చారు. రాంగ్ రూట్‌లో వెళ్తున్న వాహనదారులను ఎవరైనా ఫోటో తీసి పంపిస్తే.. అలాంటి వారికి జరిమానాలు వేసే నిర్ణయం తాజాగా అమల్లోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలో రోజురోజుకవాహనాలు పెరిగిపోతూనే ఉన్నాయి. అదే సమయంలో ట్రాఫిక్ క డా నిత్యం పెరుగుతూనే ఉంది. ఇక ట్రాఫిక్ ఉల్లంఘించి వెళ్లే వాహనదారుల సంఖ్య క డా అదే స్థాయిలో పెరుగుతోంది. దీంతో ఎక్కడికక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు.. అందులో రాంగ్ రూట్ కారణంగా జరిగే ప్రమాదాలు, మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. రాంగ్ రూట్‌లో వెళ్లే వాహనదారుల భరతం పట్టేందుకు సిద్ధం అయ్యారు. ఎవరైనా రాంగ్ రూట్‌లో వెళ్తే వారికి జేబులు చిల్లులు పడేలా ఫైన్లు వేస్తున్నారు. అయితే ఇదంతా ట్రాఫిక్ పోలీసులు ఉండే జంక్షన్ల మాత్రమే ఇప్పటివరకు ఉండేది. కానీ ఇక నుంచి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి రాంగ్ రూట్ డ్రైవింగ్ లేకుండా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.ఇందులో భాగంగానే ట్రాఫిక్ పోలీస్ లేని ప్రాంతాల్లో రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనదారుల ఫోటోలు తీసే అధికారాన్ని సాధారణ ప్రజలకు, వాహనదారులకు కల్పించారు. ఎవరైనా రాంగ్ రూట్‌లో వెళ్లినట్లు గమనిస్తే.. వారి వాహనం ఫోటో తీసి తమకు పంపిస్తే.. అలాంటి వారికి ఫైన్లు విధిస్తామని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ఆసక్తికరమైన ట్వీట్ పెట్టారు. ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించి రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనాల ఫోటోలు, వీడియోలు తీసి పంపాలని విజ్ఞప్తి చేశారు. అలాంటి ఫోటోలు వీడియోలను తమ వాట్సాప్ నెంబర్ 9490617346కు పంపించాలని.. వాటితోపాటు ఆ వాహనం లొకేషన్, టైమ్, డేట్ వంటి పూర్తి వివరాలను పంపించాలని ట్వీట్‌లో సూచించారు. పంపిన వివరాలను సేకరించి.. ట్రాఫిక్ నియమాలను అతిక్రమిం చి.. రాంగ్‌రూట్‌లో వెళ్లిన వాహనదారులకు జరిమానాలు విధించి.. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ముక్కుపిండి వసూలు చేయనున్నా రు. మే 1వ తేదీ నుంచే ఈ కొత్త నిబంధన అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. రాంగ్ రూట్‌లో వాహనదారులు ప్రయాణాలు చేయకుండా ఉ ండేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తీసుకువచ్చిన ఈ రూల్‌కు సంబంధించిన ట్వీట్‌కు నెటిజన్లు మద్దతు తెలుపుతూ రీట్వీట్లు, కామెంట్లు చేస్తున్నారు.

# మాయం కానున్న మూసీ మురుగు



హైదరాబాద్: మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ ప్రాజెక్టును చేపట్టింది. రూ. 3,100 కోట్లతో రెండు దశల్లో ట్రంక్ లైన్లు నిర్మించనున్నారు. 80 శాతం మురుగు మూసీలోకి చేరుతుండటంతో.. 39 అదనపు ఎస్టీపీలను నిర్మించనున్నారు. నిధుల సమీకరణకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తరం, దక్షిణం వైపు ట్రంక్ లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం మూసీ నదిలోకి నేరుగా మురుగు నీరు వదలడం వల్ల శుద్ధి కేంద్రాల లక్ష్యం నెరవేరడం లేదు. ట్రంక్ లైన్లు నిర్మించడం ద్వారా మురుగు నీటిని సేకరించి.. శుద్ధి కేంద్రాలకు తరలించి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు.హైదరాబాద్ నగరవాసులకు ఇబ్బందికరంగా మారిన మూసీ నది మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుం బిగించింది. మూసీ నదిలోకి మురుగు ప్రవాహాన్ని పూర్తిగా నిలిపివేయాలనే లక్ష్యంతో మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ (ఎంఆర్‌డీసీఎల్) విస్తృత ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. మూసీ నదికి ఇరువైపులా భారీ మురుగు ట్రంక్ లైన్లను నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రెండు దశల్లో రూ. 3,100 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.త్వరలో జలమండలి ఇంజనీర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి.. మురుగు కలుస్తున్న ప్రాంతాలను గుర్తించి.. లోటుపాట్లను విశ్లేషించిన తర్వాత కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని ఎంఆర్‌డీసీఎల్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రోజువారీగా ఉత్పత్తి అవుతున్న మురుగు నీటిలో 80 శాతం మూసీ నదిలోకి చేరుతోంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) మధ్యలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న నది పూర్తిగా మురుగుతో నిండిపోయింది.గతంలో జంట జలాశయాల నుంచి నార్సింగి వరకు కొంతవరకు స్వచ్ఛమైన నీరు కనిపించేది. అయితే.. ఎగువ ప్రాంతాల్లో జనావాసాలు పెరగడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు నదికి ఇరువైపులా 45 కిలోమీటర్ల మేర 2,000 మిమీ నుంచి 2,600 మిమీ డయా పైపులైన్లతో మురుగును మళ్లించాలని గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారు.రూ. 3,100 కోట్ల వ్యయంతో డీపీఆర్ క డా సిద్ధమైంది.ఆ ప్రణాళికను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తోంది ప్రస్తుతం నగరంలో 52 మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) ఉ ండగా.. సివరేజీ మాస్టర్ ప్లాన్ ప్రకారం మరో 39 ఎస్టీపీలు నిర్మించాల్సి ఉంది. ఈ ఎస్టీపీలను నిర్మించి, ట్రంక్ లైన్లకు అనుసంధానం చేయడం ద్వారా శుద్ధి చేసిన నీటిని మాత్రమే నదిలోకి వదులుతారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సమీకరణపై ఎంఆర్‌డీసీఎల్ దృష్టి సారించింది. పర్యావరణానికి కలిగే ప్రయోజనా లను వివరిస్తూ నిధుల కోసం దరఖాస్తు చేశారు. త్వరలో సానుక ల నిర్ణయం వస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బొబ్బిలి యుద్ధంలో నెగ్గిన క టమి

విజయనగరం,: విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు క టమి నేతలు. అందుకోసం పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకున్నారు. ఎలాగైనా మున్సిపల్ పీఠం దక్కించుకోవాలని క టమి నేతలు, తమ పీఠాన్ని పదిలపరచుకోవాలని వైసీపీ నేతలు ఎవరికి వారే పక్కా స్కెచ్ తో క్యాంప్ పొలిటికల్స్‌కి తెరలేపినా చివరికి క టమి నేతలే నెగ్గారు. ఈ అంశంతో విజయనగరం జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా రసవత్తరంగా మారాయి. బొబ్బిలి మున్సిపాలిటీపై ఎలాగైనా తమ జెండా ఎగురవేయాలని క టమి చేసిన ప్రయత్నం సక్సెస్ ఫుల్ గా నెరవేరింది. అవిశ్వాసానికి కావలసిన మ్యాజిక్ ఫిగర్ ను సొంతం చేసుకునేందుకు ముందుగానే వైసీపీ కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకుంది. బొబ్బిలి మున్సిపాలిటీలో మొత్తం 30 మంది కౌన్సిలర్లు ఉండగా, అవిశ్వాస తీర్మానంలో చైర్మన్ కు వ్యతిరేకంగా 20 మంది ఓటేస్తే వైసీపీ చైర్మన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది.

# ఆ నేతలు ఇద్దరు ఆల్ హ్యాపీసేనా..!

విశాఖపట్టణం, : మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గంటా నివాసరావు, బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మధ్య రేగిన వివాదాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మలుపు తిప్పారు. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీ సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ క టమి పార్టీలోని ఇద్దరు నేతలతో సమావేశమయ్యారు.వారిద్దరితో అసలేం మాట్లాడారో.. ఎలా సర్ది చెప్పారో కానీ, రెండు రోజుల క్రితం చిర్రుబుర్రులాడిన గంటా.. ఎమ్మెల్యే విష్ణుతో చేతులు కలిపారు. దీంతో ఆ ఇద్దరి మధ్య చెలరేగిన వివాదానికి ఫుల్ స్టాప్ పడినట్లేనని చర్చ జరుగుతోంది. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామక్రిష్ణంరాజు తొలి సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో రఘురామతోపాటు ఎమ్మెల్యేలు గంటా నివాసరావు, విష్ణుకుమార్ రాజు, పల్లా నివాసరావు, జగన్మోహన్, కొణతాల రామకృష్ణ సభ్యులుగా ఉన్నారు. అయితే రెండు రోజుల క్రితం విశాఖ నగరానికి చెందిన ఎమ్మెల్యేలు గంటా, విష్ణుకుమార్ రాజు మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే.ఇది జరిగిన రెండు రోజులకు డిప్యూటీ స్పీకర్ రఘురామ ఎంట్రీతో ఆ ఇద్దరి మధ్య గొడవకు శుభం కార్డు పడిందని అంతా చెబుతున్నారు. క టమిలో ఉంటూ విపక్షంలా వ్యవహరించడం సరికాదన్న రీతిలో ఇద్దరూ ఇప్పుడు ఒక్కటైపోయారంట. పార్టీలు వేరైనా క టమిలో కలిసికట్టుగా ఉంటూ విశాఖ అభివృద్ధి కోసం పాటుపడాలని ఇద్దరు సీనియర్ నేతలు కోరుకుంటున్నారని జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది.విశాఖ ఫిల్మ్ నగర్ భూముల లీజు విషయంలో స్థానిక ఎమ్మెల్యే గంటాకు తెలియకుండా బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మిగిలిన ఎమ్మెల్యేలతో కలిసి కలెక్టర్ కు వినతి పత్రం పంపడం వివాదానికి దారితీసింది. ఈ అంశంపై విశాఖ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక సందర్భంగా కలుసుకున్న విష్ణు, గంటా.. ఫిల్మ్ నగర్ లీజుల విషయంపై బహిరంగంగా వాదులాడుకున్నారు. ఈ విషయంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు క్షమాపణ చెప్పినా, గంటా తీవ్ర మనస్థాపంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.విశాఖ ఫిలింనగర్ క్లబ్ కు గత ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమికి సంబంధించి కలెక్టర్ ను కలిసి విష్ణుకుమార్ రాజు లేఖ ఇవ్వడంపై గంటా మండిపడ్డారట. తన సంతకం లేకుండా తన నియోజకవర్గానికి సంబంధించిన అంశంపై కలెక్టర్ కు లేఖ ఎలా ఇస్తారంటూ విష్ణుపై గంటా ఆగ్రహం వ్యక్తం చేశారట.దీనిపై విష్ణుకుమార్ రాజు స్పందిస్తూ ఫిల్మ్ క్లబ్ కు కేటాయించిన భూమి అలాట్ మెంట్ లెటర్లో 33 ఏళ్లు అనేది మిస్సయ్యిందని దీనిపై కరెక్షన్ చేయడానికే కలెక్టర్ ని కలిసి లేఖ ఇచ్చినట్లు వివరణ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సంతకం తీసుకుని కలెక్టర్ కి ఇవ్వాలని..అలా జరక్కపోవడంతో గంటాకు విష్ణు సారీ క డా చెప్పారట. దీంతో ఇద్దరి మధ్య తలెత్తిన విబేధాలు, రఘురామ ఎంట్రీతో సద్దుమణిగినట్టేనని అంటున్నారు. విష్ణు వర్సెస్ గంటా మధ్య గొడవలు ఇప్పటివి కావని..ఎప్పటినుంచో ఇద్దరి మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటోందన్న చర్చ విశాఖ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. ఎందుకంటే విశాఖ ఉత్తర నియోజకవర్గానికి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే. దాన్ని ఆయన కంచుకోటగా మార్చుకున్నారు. 2014లో అదే నియోజకవర్గం నుంచి టీడీపీ–బీజేపీ స్పర్థిగా రాజు గెలుపొందారు.ఆనాటి నుంచి నియోజకవర్గంలో ఆయనకు మంచి సంబంధాలే ఉన్నాయట. 2019లో అదే నియోజకవర్గం నుంచి బీజేపీ స్పర్థిగా విష్ణుకుమార్ రాజు, టీడీపీ నుంచి గంటా, వైసీపీ నుంచి కేకేరాజు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో గంటా విజయం సాధించారు. ఆ తర్వాత గంటా, రాజుకు మధ్య మాటలయుద్ధం తారస్థాయిలో ఉండేదట. ఒకరినొకరు ముఖం చూసుకోని స్థాయికి వెళ్లిపోయాయని వారి సన్నిహితుల మధ్య టాక్ విన్పిస్తోంది.

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# చెత్తను వేయకుండా సూపర్ ప్లాన్



విశాఖపట్టణం: ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నివారించేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త ఆలోచన చేసింది. స్థానికుల సహకారంతో దీనిని అమలు చేస్తోంది. చెత్త వేసే ప్రదేశాలను శుభ్రపరిచి.. దేవుడి ఫోటోలు, మొక్కల కుండీలు, ముగ్గులు ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా ఆ ప్రదేశంలో మరోసారి చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని ప్రదేశాల్లో ఇది మంచి ఫలితాలు ఇవ్వటంతో త్వరలోనే విశాఖ నగరం మొత్తం అనుసరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వీధుల్లో నడిచివెళ్లేటప్పుడూ.. కొన్నిసార్లు గోడలపై గమనించే ఉంటారు.. ఇక్కడ మూత్రం పోసిన వాడు గాడిద. ఇక్కడ చెత్త వేస్తే శిక్షార్హం.. అంటూ కొటేషన్లు, హెచ్చరిక బోర్డులు గమనించే ఉంటారు. ఎవరెన్ని కొటేషన్లు రాసినా.. అధికారులు ఎన్ని హెచ్చరికలు చేసినా కొంతమంది మాత్రం పద్ధతి మార్చుకోరు. పరిశుభ్రతతో పనిలేదు.. అధికారుల హెచ్చరికలతో అస్సలు అవసరం లేదు.. తమ పంథా తమదే..తమ పని తమదే. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు.. చెత్త వేసేస్తూ ఉంటారు. ప్రభుత్వం ఇంటింటికీ చెత్త సేకరణ జరుపుతున్నా.. చెత్త కుండీలు ఏర్పాటు చేసినా క డా ఇలాంటి వారిలో మార్పులు ఆశించడం అత్యాశే అవుతోంది. కాలనీలలోని ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు, చెత్తను పారబోస్తూ అపరిశుభ్ర వాతావరణానికి కారణమవుతున్నారు. అలాంటి చోట్ల అధికారులు బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఇలాంటి వారిలో ఎలాంటి మార్పూ లేదు. దీంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఓ సరికొత్త ఆలోచన చేసింది. స్థానికుల సహకారంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తోంది. ఎక్కడైతే వ్యర్థాలను పారేస్తున్నారో అలాంటి ప్రదేశాలను గుర్తించి.. ఆ ప్రాంతాన్ని పరిశుభ్రం చేస్తున్నారు. ఆ తర్వాత దేవుడి ఫోటోలు పెట్టి.. ముగ్గులు వేస్తున్నారు. మరికొన్ని చోట్ల కుండీలలో మొక్కలు ఉంచుతున్నారు. ప్రయోగాత్మకంగా కొన్ని చోట్ల ఈ పద్ధతి అనుసరించగా సత్ఫలితాలు వచ్చాయి. అందుకే విశాఖపట్నం నగరం మొత్తం ఈ విధానం అనుసరించాలని జీవీఎంసీ ఆలోచనలు చేస్తోంది. దేవుడి ఫోటోలు పెట్టడం, ముగ్గులు పెట్టటంతో చెత్త వేసేవారిలో మార్పు వస్తోంది.

తమ చర్యలను విరమించుకుంటున్నారు. దీంతో విశాఖపట్నం మొత్తం ఈ కార్యక్రమం అమలు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వవార్డులో ఉన్న ఎంవీపీ కాలనీ సెక్టార్?9లో ఇటీవల జీవీఎంసీ ఈ కార్యక్రమం నిర్వహించింది. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పరిసరాలను నిర్వహించడంపై స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్పొరేటర్ గోలగాని మంగవేణి ప్రజలు తమ పరిసరాలను చెత్త లేకుండా ఉంచుకోవాలని కోరారుచెత్త వేసే ప్రాంతంలో శుభ్రం చేసి ముగ్గులు వేశారు.

అలాగే బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పారేసే వారిపై కఠినమైన జరిమానాలు విధిస్తామని జీవీఎంసీ అధికారులు హెచ్చరిస్తున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. అలా కాదని నిబంధనలు అతిక్రమించి చెత్త వేస్తే వేయి రూపాయలు జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారు.

# 2వేల 200 కిలోమీటర్లకు గ్రేటర్ హైదరాబాద్




హైదరాబాద్: తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీని విస్తరించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్‌ను (ఔటర్ రింగ్ రోడ్) ఆనుకుని ఉన్న 27అర్బన్ లోకల్ బాడీలను (మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు) జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగా తెలంగాణ మునిసిపల్ యాక్ట్, జీహెచ్ఎంసీ యాక్ట్‌ను సవరణ చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రాష్ట్రంలో మరో కొత్తడిస్కం (మూడోది) ఏర్పాటునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త డిస్కం పరిధిలోకి ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్స్ వస్తాయన్నారు. ఇక, ప్రతి కార్పొరేటర్ డివిజన్ కు రూ. 2కోట్ల విడుదలకు కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. అటు 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఉఊఓఅ లో కలిపుతూ ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయం జీహెచ్ఎంసీ కౌన్సిల్ ముందు పెట్టారు మేయర్. 2 కోట్ల వరకు పనులకు నిధులు మంజూరు చేయడం మంచి నిర్ణయం అని కార్పొరేటర్లు అన్నారు. 2007 వరకు ఓఅఊ 173 చదరపు కిలోమీటర్లు ఉండేది. 2009కి ముందు 100 డివిజన్లు, 2009 తర్వాత 150 డివిజన్లు వచ్చాయి. 625 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించింది. ఇప్పుడు జీహెచ్ఎంసీ భారీగా విస్తరించనుంది. ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరిస్తే 2వేల 200 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరణ జరిగే అవకాశం ఉంది. దీంతో ఉఊఓఅలో డివిజన్లు భారీగా పెరగనున్నాయి. పెద్ద అంబర్ పేట్,జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల,తుక్కుగూడ, మేడ్చల్,నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్. ఈ విలీనం ద్వారా జీహెచ్ఎంసీ పరిధి, జనాభా భారీగా విస్తరించనుంది. ఇక రాష్ట్రంలో మూడో డిస్కం (విద్యుత్ పంపిణీ సంస్థ) ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్‌పై ఉన్న రూ. 59,671 కోట్ల నష్టాల భారాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం దోహదపడనుంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రస్తుత డిస్కంల పరిధిలో ఉండగా.. మిషన్ భగీరథ, మెట్రో వాటర్ బోర్డులకు సంబంధించిన విద్యుత్ సరఫరాను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురానున్నారు.

# రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం

**శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాక ర్ మక్కాన్ సింగ్ కల సాకారం**

**వేలాదిమంది యువతకు ఉపాధి అవకాశాలు**

**గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు**

గోదావరిఖని: హైదరాబాదులో జరిగిన మంత్రివర్గ క్యాబినెట్ సమావేశంలో రామగుండంలో ఎనిమిది వందల మెగావాట్ల సామర్థ్యం కలిగిన కొత్త విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీనితో రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాక ర్ మక్కాన్ సింగ్ కల సాకారమైంది. తద్వారా పారిశ్రామిక ప్రాంతంలో అర్హత కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు కలిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని పట్టణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, దీటి బాలరాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రామగుండంలోని బి–పవర్ హౌస్ లో 800 మెగావాట్ల కొత్త విద్యుత్ ప్లాంటు ఏర్పాటు కోసం ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం సాకారమైందని అన్నారు. రామగుండం కు భవిష్యత్తులో మహార్దశ ఉందని పేర్కొన్నారు. ఇటీవల 900 కోట్లతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే సారథ్యంలో అన్ని విధాల అభివృద్ధి పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్త విద్యుత్ ప్లాంటు పూర్తి అయితే స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేతగానితనంతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. చిల్లర మాటలతో ప్రజలను మభ్య పెట్టారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీలుఉనికి కోసం నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలే వారికి బుద్ధి చెప్తారని హితువు పలికారు. ఈ సందర్భంగా సీఎంరేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో పాటు స్థానిక మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు కి కృతజ్ఞతలు తెలిపారు.

## హస్తినపై మనస్సులో..

# అమరావతిలో తనువు

ఏలూరు, : డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎమ్మెల్యే పదవి పట్ల సంతృప్తిగా లేరు. ఆయన చూపంతా హస్తినపైనే ఉంది. గత ఎన్నికల సమయంలో రఘురామ కృష్ణరాజు నరసాపురం పార్లమెంటు టిక్కెట్ కోసం చివర వరక ప్రయత్నించారు. అయితే అది బీజేపీ కోటాలోకి వెళ్లిపోవడంతో ఆయనకు ఎక్కడో ఒకచోట స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉండి శాసనసభ నుంచి టీడీపీ పోటీ చేయించింది. గెలిచిన తర్వాత డిప్యూటీ స్పీకర్ పదవిని అప్పగించింది. కేబినెట్ ర్యాంకు పదవి అయినప్పటికీ ఆయన మనసంతా ఢిల్లీపైనే ఉంది. వచ్చే ఎన్నికల నాటికి తాను పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లే కనపడుతుంది. ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు క డా ఇలాగే ఉంటున్నాయి. ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు క డా ఇలాగే ఉంటున్నాయి.

అయితే అప్పటికే ఉండి నియోజకవర్గానికి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మంతెన రామరాజు ను ఒప్పించి రఘురామ కృష్ణరాజుకు టీడీపీ నాయకత్వం ఆ సీటును కేటాయించింది. మంతెన రామరాజుకు నామినేటెడ్ పోస్టు ఇచ్చింది. ఆయనను ఏపీఐఐసీ ఛైర్మన్ గా నియమించింది. అయితే అక్కడ జనసేన లో క డా కొంత అసంతృప్తి కనపడుతుంది. ఉండి నియోజకవర్గం తమకు కావాలని గత ఎన్నికల్లోనే జనసేన గట్టిగా పోరాడింది. అయితే రఘురామ కృష్ణరాజు కోసమే కాకుండా,టీడీపీ సిట్టింగ్ సీటు కావడంతో జనసేకు ఇవ్వలేదు. పదవి దక్కకపోవడంతో ఆయన అసంతృప్తిగా ఉన్నారని సమాచారం. నాగరాజు శెట్టి బలిజ సామాజికవర్గం నేత కావడంతో ఆయన తన అసంతృప్తిని సన్నిహితుల ముందు వెళ్లగక్కుతున్నారట. మరొకవైపు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు మాత్రం వచ్చే ఎన్నికల్లో ఉండి నుంచి పోటీ చేయడానికి పెద్దగా ఇష్టపడటం లేదు. రఘురామ కృష్ణరాజుకు రాష్ట్ర రాజకీయాల కంటే ఢిల్లీలో ఉండటమే ఎక్కువగా ఇష్టపడతారు.

# చలికాలంలో ఆరోగ్య రక్షణ ఇలా



చలికాలంలో పిల్లల నుంచి పెద్దల వరక అందరికీ అనారోగ్య సమస్యలు వస్తూనే ఉంటాయి. ఎక్కువగా దగ్గు, జ్వరం, జలుబు వంటివి పీడిస్తుంటాయి. ఈకాలంలో వైరస్, బ్యాక్టీరియా సులభంగా వ్యాప్తిచెందుతాయి. చిన్న పిల్లలు జబ్బుల బారినపడుతుంటారు. ఈ క్రమంలో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రధానంగా కేంద్రీకరించాలి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లల ఆరోగ్యంపై ఈ కాలంలో ప్రత్యేక శ్రద్ధఅవసరం.

దుస్తులు : సీజన్ మారినప్పుడు వాతావరణంలో వచ్చే మార్పులు పిల్లలకు ఇబ్బంది కలిగిస్తాయి. పిల్లల ముఖం, శరీరంపై సూక్ష్మక్రిములు దాడి చేస్తాయి. అందువల్ల పిల్లలకు డ్రెస్ విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖం, శరీరం మొత్తం కప్పి ఉంచే డ్రెస్ వెయ్యాలి. చలి తగలకుండా.. వెచ్చదనం ఉండేలా చెయ్యాలి. ఫుల్ స్లీవ్స్, మంకీ క్యాప్స్, ఫుల్ లెంగ్త్ పాంట్స్ వాడాలి.

పరిశుభ్రత : పిల్లల గది, ఆడుకునే ప్రదేశాలు, చదువుకునే ప్రదేశం అన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూడాలి. పిల్లలు ఎక్కువగా ఇండోర్స్‌లోనే ఉంటారు కాబట్టి.. ప్రతి రోజూ ఇల్లు పరిశుభ్రంగా ఉంచాలి. పిల్లలకు వాడే బట్టలు, సాక్స్, స్కూల్ బ్యాగ్స్, బొమ్మలు అన్నీ పొడిగా, శుభ్రంగా ఉండాలి. పిల్లల రోగ నిరోధకశక్తి బలంగా ఉండాలి. తినడానికి ముందు తరువాత చేతి పరిశుభ్రతను పాటించేలా చూడాలి. పిల్లల పరిసరాలు, వస్తువులను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలి.

సరైన ఆహారం : పిల్లలు తినే ఆహారంపైనే వారి ఇమ్యూనిటీ ఆధారపడి ఉంటుంది. అందువల్ల వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఆహారం ఎక్కువగా ఇవ్వాలి. పాలు, పండ్లు, గుడ్లు, క రగాయలు, ఆకుక రలను ఎక్కువగా ఇవ్వాలి. నీరు : చలికాలంలో చర్మం త్వరగా పొడిబారిపోతుంది. అందువల్ల పిల్లలతో నీరు బాగా తాగిస్తూ ఉండాలి. నీరు చర్మాన్ని తేమగా ఉంచి.. బ్యాక్టీరియాతో పోరాడేలా చేస్తుంది. నీటి వల్ల శరీరం.. విష వ్యర్థాలను బయటకు పంపేందుకు వీలవుతుంది.

నిద్ర : చలికాలంలో పిల్లలు బాగా నిద్రపోయేలా చెయ్యాలి. తద్వారా వారి ఇమ్యూనిటీ బాగా పెరుగుతుంది. శారీరకంగా క డా పిల్లలు ఎదిగేందుకు నిద్ర చాలా అవసరం. రోజూ కనీసం 7 గంటలైనా పడుకునేలా చెయ్యండి.

టీకాలు వేయించాలి: ఇన్‌ఫ్లుయెంజా వ్యాక్సిన్‌తో పిల్లలకు దగ్గు, జలుబు, జ్వరం రాకుండా ఉంటుంది. వీటిని ఏడాది పిల్లలకు రెండుసార్లు వేస్తారు. ఆ తర్వాత ఐదేళ్ల వరకు ఏటేటా ఒక్కొక్కటి చొప్పున తీసుకోవాలి. సీజనల్ టీకాలు వేయించాలి. చిన్నపిల్లలు ఉండే గదులను పరిశుభ్రంగా ఉంచాలి. చల్లటి వాతావరణంలో అనేక వైరస్‌లు విజృంభిస్తాయి. పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన తర్వాత అల్పాహారం తీసుకునే ముందు చేతులు, కాళ్లు బాగా కడగాలి. విటమిన్ సి, ఐరన్, జింక్ వంటి మినరల్స్ అధికంగా ఉన్న ఆహారాన్ని అందిస్తే నిరోధక శక్తి పెంపొందుతుంది. పండ్లు, క రగాయలు, గోధుమలు, నాటు గుడ్లు వంటివి ఇందులో చేర్చాలి.

చలి కాలంలో శరీరానికి చెమట ఎక్కువగా పట్టనందున పిల్లలు తక్కువ నీరు తాగుతుంటారు. వీలైనంత వరకు అవసరమైనంత గోరువెచ్చని నీరు అందించాలి.

చల్లని గాలులతో పిల్లలకు జ్వరంతోపాటు శ్వాసకోస సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒక్కోసారి జలుబు అధికమైతే పిల్లలకు ఆయాసం రావొచ్చు. ఇలాంటి సందర్భాల్లో వెంటనే వైద్యులను సంప్రదించాలి. సాధారణంగా జబ్బు చేసిన ప్రతిసారీ వారికి యాంటీబయాటిక్ ఇస్తుంటారు. జలుబు, దగ్గుకు సొంతంగా ఔషధాలు వేస్తుంటారు. ఇలా ప్రతిసారీ ఇవ్వడంతో సహజమైన రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. సకాలంలో వైద్యులను సంప్రదించి తగిన వైద్యం అందించాలి.

వ్యాయామం: పిల్లలు బయటికి వెళ్లి సూర్యకాంతిలో ఆడుకునేలా ప్రోత్సహించాలి. రెగ్యులర్ వ్యాయామం పిల్లల పూర్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

సీజనల్ మార్పులతో: ఉదయం చలి కారణంగా ఇంటి నుంచి బయట అడుగు పెట్టాలని అనిపించదు. దీనినే సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ అని క డా అంటారు. రోజులో ఎక్కువ భాగం నీరసంగా, విచారంగా లేదా నిరుత్సాహంగా అనిపిస్తుంది. ఒకప్పుడు ఆనందించిన కార్యకలాపాలపై ఆసక్తి కోల్పోతారు. అతిగా నిద్రపోతారు.

ఒంటి నొప్పులే అధికమే: ఉదయాన్నే ఒళ్లంతా నొప్పులతో నిద్రలేవడానికి చాలా మందికి ఇబ్బందిగా ఉంటుంది. కొందరైతే కీళ్ల నొప్పులతో లేచి నడవలేని పరిస్థితి ఉంటుంది. అందుకే శీతాకాలంలో శరీరాన్ని వీలైనంత వెచ్చగా ఉంచుకోవాలి. చలికాలంలో ఒళ్లు నొప్పులు మరింతగా బయటపడతాయి. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

కీళ్లపై ఒత్తిడి : చలి పెరిగే కొద్దీ, వాతావరణ పీడనం తగ్గుతుంటుంది. ఈ పీడన మార్పు వల్ల కీళ్ల చుట్టూ ఉన్న కండరాలు, స్నాయువులు, లిగమెంట్లు కొద్దిగా ఉబ్బుతుంటాయి. ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఈ నొప్పి ఎక్కువగా ఉంటుంది. వాతావరణ పీడనంలో మార్పులు మైగ్రేన్లు, రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఫైబ్రోమైయాల్జియా, ఆస్టియో ఆర్థరైటిస్–ప్రేరిత నొప్పి, వెన్నునొప్పి, న్యూరోపతిక్ నొప్పి వంటి వివిధ రకాల నొప్పికి కారణమవుతాయి. నొప్పులు ఎక్కువగా ఉంటే డాక్టరును సంప్రదించాలి.

# జాతీయ పోటీలకు ఎంపికైనా పెద్దపెల్లి కరాటే క్రీడకారులు

**రాష్ట్ర స్థాయిలో ముగ్గురికి బంగారు పథకాలు**



రామగుండం: తెలంగాణ రాష్టం ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న స్కూల్ గెమ్స్ ఆఫ్ ఫెడరల్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పెద్దపల్లి జిల్లా కరాటే క్రీడకారులు అత్యంత ప్రతిభ కనబర్చారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో అండర్ 14 విభాగంలో 23,24 తేదిల్లో జరిగిన రాష్ట్ర స్థాయి సెలెక్షన్ లో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఎం.ముక్తిశ్రీ, సునీహసుల్తానా, పవన్ కుమార్ బంగారు పథకాలు సాధించారు.–26హేమలత మహాజీ,–20 బాలుర విభాగంలో బి శ్రీమన్ కాంస్య పతకం సాధించారు. డిసెంబర్ 14 నుండి 19 వరకు మధ్యప్రదేశ్ ఇండోర్ లో స్కూల్ గెమ్స్ ఫెడరేషన్ ఇండియా జాతీయ పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపికైయ్యారు. రాష్ట్ర స్థాయిలో బంగారు పథకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనా క్రీడాకారులను జపాన్ షటోరియో కరాటే స్కూల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తగరపు శంకర్,రాష్ట్ర కార్యదర్శి, ఏం రమేష్, కోశాధికారి, శ్రీనివాస్ యాదవ్,జపాన్ సిటోరియో కరాటే స్కూల్ గౌరవ అధ్యక్షులు రాజ్ కుమార్ ,స్పందన క్లబ్ సెక్రటరీ డాక్టర్ కే నరేంద్ర సోనీ,స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, బి పరమేష్, శ్రావణ్ కుమార్ పటేల్, రోహిత్ కుమార్, నిదేశ్ కుమార్, శైలజ, సంజన, అభిజ్ఞ, శుభ శ్రీ, మరియు తల్లిదండ్రులు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

# సంక్రాంతి వరకు ఆప్కో వస్త్రాలపై రిబేటు

అమరావతి: రాష్ట్ర ప్రజలకు ఆప్కో షోరూమ్‌లలో చేనేత వస్త్రాలపై 40 శాతం రాయితీని సంక్రాంతి వరక అమలు చేయనున్నట్లు చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్‌సవిత తెలిపారు. పండగల నేపథ్యంలో ప్రవేశపెట్టిన రాయితీని ప్రజలు, వినియోగదారుల నుంచి వచ్చిన స్పందన నేపథ్యంలో సక్రాంతి వరక కొనసాగించాలని నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయితీ అమ్మకాలతో ప్రజలకు చేనేత వస్త్రాలను మరింత చేరువ చేసే అవకాశం కలుగుతుందన్నారు. క డిన ఉపాధి లభిస్తుందని తెలిపారు. రాయితీ ఇవ్వడానికి ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కో షోరూమ్‌లలో రోజుకు సరాసరి రూ. 3 లక్షలు చొప్పున విక్రయాలు జరిగేవని, రాయితీ ఇవ్వడంతో ప్రస్తుతం రూ. 9 లక్షలకు పెరిగినట్లు మంత్రి పేర్కొన్నారు.


# సినిమా..

## 'నారి నారి నడుమ మురారి' నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్...



చార్మింగ్ స్టార్ శర్వా నంద్, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నటిస్తున్న హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి' జనవరి 14న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయు, సాక్షి వైద్య కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్ర బృందం మ్యూజికల్ ప్రమోషన్స్ ని ప్రారంభించింది. విశాల్ చంద్రశేఖర్ స్వరపరిచిన ఫస్ట్ సింగిల్ 'భల్లే భల్లే' సాంగ్‌ను విడుదల చేశారు. ఇది యంగ్ లవ్ లోని హ్యాపీనెస్ ని ప్రజెంట్ చేస్తోంది. హరిచరణ్ పాడిన, రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాట విన్న వెంటనే ఆకట్టుకుంటుంది. శర్వా, సాక్షి పాత్రల మధ్య ఉండే కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పాట ఒక విజువల్ ట్రీట్‌లా ఉంది. కేరళలోని పచ్చని ప్రకృతి సౌందర్యం నేపథ్యంలో చిత్రీకరించిన ఈ పాటలోని ఫ్రేమ్‌లు, జంట మధ్య వికసిస్తున్న ప్రేమ అద్భుతంగా చూపించాయి.

## జనవరి 14న విడుదలఅందుకే 'ఉస్తాద్ భగత్‌సింగ్' వదులుకోవాల్సి వచ్చింది





పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' (జబబిజీజీట ఃష్ట్రజీణజీబి ాతినిణష్ట్ర). ఈ సినిమాలో సాక్షి వైద్య నటించనున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది.

షూటింగ్‌లో క డా జాయిన్ అయినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా వీటిపై సాక్షి (ాజీఎబష్ట్రతి ఎజీతిటఎజీ) ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. తనకు ఆఫర్ వచ్చినా కానీ, చేయలేకపోయినట్లు తెలిపారు."ఉస్తాద్ భగత్‌సింగ్'లో కీలకపాత్రలో నాకు అవకాశం వచ్చింది. కానీ, ఆ సమయంలో నా కుటుంబ అత్యవసర పరిస్థితి కారణంగా నేను వేరే ఊరు వెళ్లాల్సి వచ్చింది. అదే సమయంలో మూవీ టీమ్ సభ్యులు ఫోన్ చేసి రేపటి నుంచి షూటింగ్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. వెళ్లలేని పరిస్థితుల్లో తేదీలు సర్దుబాటుచేయలేక దాన్ని వదులుకున్నాను" అని సాక్షి తెలిపారు. "గతంలో నేను నటించిన కొన్ని సినిమాలు వరుసగా ఫ్లాప్ కావడంతో నన్ను ఆ సినిమానునుంచి తీసేశారు అని వార్తలు వచ్చాయి. ప్రేక్షకుల దృష్టికోణంలో అది నిజమేనేమో.. కానీ.. నేను అలాంటివి పట్టించుకోను. నా పని నేను చేసుకుంటూ ముందుకుసాగుతాను.

## బిగ్ షాకిచ్చిన శ్రద్ధాకపూర్.




గత కొద్దికాలంగా ఇండియన్ సినీ ఇండస్ట్రీలో పెళ్లిళ్ల హవా కనిపిస్తోంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా చాలామంది సెలబ్రిటీలు బ్యాచ్‌లర్ లైఫ్‌కు గుడ్‌బై చెబుతూ కొత్త జీవితాన్ని మొదలుపెడుతున్నారు. కెరీర్‌తో పాటు పర్సనల్ లైఫ్‌క సమాన ప్రాధాన్యం ఇస్తూ, తమ జీవిత భాగస్వామితో సెటిల్ అవ్వాలని భావిస్తున్నారు. కొందరు స్టార్ సెలబ్రిటీలు ముందుగానే తమ పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించి అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం రిలేషన్‌షిప్‌ను సీక్రెట్‌గా ఉంచి, పెళ్లి తర్వాతే విషయం బయటపెడుతున్నారు. ఇంకొందరు సెలబ్రిటీలు మాత్రం ప్రేమ, పెళ్లి విషయాల్లో పూర్తి క్లారిటీ ఇవ్వకుండా.. పార్ట్‌నర్‌తో కలిసి ఈవెంట్స్, ఫంక్షన్లకు హాజరవుతూ ఆసక్తిని పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అభిమానులు, నెటిజన్లు సోషల్ మీడియాలో అనేక రకాల ఊహాగానాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఇదే ట్రెండ్ బాలీవుడ్‌లోనూ కొనసాగుతోంది. తాజాగా, ఓ యంగ్ హీరోయిన్ పెళ్లి చేసుకుంటానని పెట్టిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ గత కొద్ది కాలంగా రచయిత రాహుల్ మోదీతో ప్రేమాయణం నడుపుతోంది. నిత్యం వీరిద్దరు పలు వెకేషన్స్‌కు, డిన్నర్‌కు వెళ్తూ వార్తల్లో నిలుస్తున్నారు. అయినప్పటికీ తమ రిలేషన్‌షిప్ గురించి మాత్రం అధికారికంగా స్పందించడం లేదు. ఎన్ని వార్తలు వచ్చినప్పటికీ సైలెంట్‌గా తమ పని తాము చేసుకుంటున్నారు. ఈక్రమంలోనే.. ఓ జ్యువెలరీ బ్రాండ్ ప్రమోషన్స్‌లో భాగంగా శ్రద్ధా పెళ్లిపై స్పందించింది. అందులో లవ్ బ్రేకప్ గురించి మాట్లాడింది. ఇక ఈ వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది.

## ఫన్ యాక్షన్ ఎమోషన్ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి..

మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి 'మన శంకర వర ప్రసాద్ గారు'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇందులో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రతో నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటిస్తోంది. 'మన శంకర వర ప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. "ఇది మైల్ స్టోన్ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ చేయడం ఒగ గౌరవంగా భావిస్తున్నాము. నాన్నగారి కోర్ జానర్ లో చేయడం, అనిల్ గారు ఆ జానర్ ని తీసుకోవడం సూపర్బ్. సాహు గారితో జర్నీ బ్యూటీఫుల్. ఇది చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన మైల్ స్టోన్ ప్రాజెక్ట్. ఈ కాంబినేషన్ మళ్ళీ కంటిన్యూ కావాలని కోరుకుంటున్నాను. వెంకటేష్ గారు బిగ్ ఇంపాక్ట్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఆయన వచ్చిన తర్వాత ఫన్ మరింతగా రైజ్ అవుతుంది. చాలా ముఖ్యమైన పాత్ర. చాలా ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్న రిచ్ క్యారెక్టర్. చిరంజీవి గారి క్యారెక్టర్ లో ఫన్ యాక్షన్ ఎమోషన్ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి. వెంకటేష్ గారు చిరంజీవి గారి మధ్య చాలా అద్భుతమైన కామెడీ సీన్స్ఉంటాయి. ట్రైలర్ జస్ట్ సాంపిల్ మాత్రమే. ఈ సినిమా సంక్రాంతి విందు అనేది చిన్న మాట.. అద్భుతంగా ఉంటుంది" అన్నారు.



## రష్మీ ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకుంది...!



జబర్దస్త్ హాట్ యాంకర్ రష్మీ గౌతమ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందం, అభినయం ఉన్న ఈ భామ.. హీరోయిన్ మెటీరియల్ అయినా క డా ఛాన్స్ లు మాత్రం దక్కడం లేదు. అయినా క డా అడపాదడపా హీరోయిన్ గా కనిపిస్తూనే ఉంది. జబర్దస్త్ నుంచి వెండితెరకు వచ్చిన అనసూయ.. ప్రస్తుతం ఎంత బిజీగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ, రష్మీ మాత్రం జబర్దస్త్ ను వదలకుండా యాంకర్ గా కొనసాగుతూనే సినిమాల్లో క డా బిజీగా మారింది. ఇక నిత్యం రష్మీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూనే ఉంటుంది. ముఖ్యంగా జంతు ప్రేమికురాలు అయినా రష్మీ.. వాటికి ఏదైనా అయితే మాత్రం అస్సలు తట్టుకోలేదు. వా టిని సంరక్షించాలని కోరుతూ ఉంటుంది. మూగ జీవాలు అంటే ఆమెకు ప్రాణం. అయితే ఈమధ్యనే రష్మీకి సర్జరీ జరిగిన విషయం తెల్సిందే. దానివలన ఆమె కొన్నిరోజులు వృత్తికి దూరమయ్యినట్లు క డాతెలిపింది. అయితే తాజాగా రష్మీ మరో కఠిన నిర్ణయాన్ని తీసు కుంది. వృత్తితో పాటు సోషల్ మీడియాకు క డా ఆమె ఒక నెలరోజులు దూరంగా ఉండనున్నట్లు తెలిపింది. 'హలో అందరికీ నెల రోజుల పాటు అవసరమైన డిజిటల్ డిటాక్స్ తీసుకుంటున్నా ను. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా కొన్ని అవరోధాలను ఎదుర్కొం టున్నాను. నేను మీ అందరికీ మాట ఇస్తున్నాను. కచ్చితంగా నేను ధృడంగా తిరిగివస్తాను. నేను నా శక్తిని పునరుద్ధరించుకోవాలి. నన్ను నేను మెరుగుపరుచు కోవాలి. నాకు ఏది కావాలి.. ఎలాంటివి కావాలని నా ఆత్మా పరిశీలన చేసుకోవద్దని సమయం పడుతుంది. అందరూ నేను బలంగా ఉ న్నానని అనుకుంటారు. కానీ, నేను క డా చాలా కృంగిపోయాను. వాటన్నింటిని సరిదిద్దుకోవాలి. నేను ఉన్నా లేకున్నా మీ ప్రేమ నాపై ఎల్లప్పుడూ ఉంటుందని ఆశిస్తు న్నాను' అంటూ రాసుకొచ్చింది. అం తేకాకుండా ఏదీశాశ్వతం కాదు. ఈ కాలం గడిచిపోతుంది' అంటూ చెప్పుకొచ్చింది. రష్మీ పోస్ట్ వెనుక ఆంతర్యం ఏంటి.. ? నిజంగానే డీటాక్స్ కోసం ఈ నిర్ణయం తీసుకుందా.. ? లేక వేరే ఏదైనా కారణమా అనేది తెలియాల్సి ఉంది. ఇక ఈ పోస్ట్ చూసిన అభిమానులు ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకున్నావ్ రష్మీ.. అన్ని సెట్ అవుతాయి. జాగ్ర త్తగా ఉండు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. కొందరేమో జబర్దస్త్ నుంచి రష్మీ బయటకు వచ్చేసిందని, కొత్త ప్రాజెక్ట్ ఓకే చేయ డంతో దానికోసం ప్రిపేర్ అవుతుందని అంటున్నారు. మరి ఇందులో ఏది నిజమో అనేది తెలియాల్సి ఉంది.

## రాంచరణ్ నయా ప్లాన్..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో పెద్ది సినిమా చేస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా పెద్ది సెట్స్‌పై ఉండగానే రాంచరణ్ నయా ప్లాన్‌కు సంబంధించిన న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇంతకీ విషయమేంటంటే రాంచరణ్ ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్లాన్ చేసుకున్నాడట. ఇందులో భాగంగానే కేజీఎఫ్, సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశాలున్నాయని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లాంచ్ కంటే ముందు రాంచరణ్ చేతిలో చాలా సమయం ఉండనుండగా.. ఈ టైంలో పలువురు పాపులర్ డైరెక్టర్లతో కథా చర్చలు జరుపాలని నిర్ణయించుకున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అన్నీ అనుకున్నట్టు కుదిరితే రాంచరణ్ మరికొన్ని రోజుల్లో తన కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన క డా చేయబోతున్నాడని జోరుగా టాక్ నడుస్తోంది.

రాంచరణ్ నటిస్తోన్న పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ విడుదలకు ముందే కొత్త సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలనుకుంటున్నాడట రాంచరణ్. మరి ఇదే నిజమైతే రాంచరణ్ పెద్ది సినిమా అప్‌డేట్స్‌తోపాటు రానున్న రోజుల్లో కొత్త సినిమాలకు సంబంధించిన విషయాలను క డా షేర్ చేసుకోబోతున్నాడన్నమాట. ఇక రాంచరణ్ అభిమానులకు పండగేనన్నమాట. రాంచరణ్ రంగస్థలం తర్వాత సుకుమార్‌తో మరో సినిమాకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే.

## పవన్ సినిమాలో రాశీ ఖన్నా.



టాలీవుడ్‌లో దశాబ్దకాలంగా తనదైన ముద్ర వేసుకున్న కథానాయిక రాశీ ఖన్నాకు ఎట్టకేలకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాలో ఇప్పటికే శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. మరో కథానాయికగా రాశీ ఖన్నా ఎంపికైనట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమాలో శ్లోక అనే పాత్రలో కనిపించబోతుంది రాశీ. ఈ సందర్భంగా రాశీ ఫొటోను చిత్రయూనిట్ పంచుకుంది. మరో వైపు ఇప్పటికే రాశీ షూటింగ్ సెట్‌లో అడుగు పెట్టి, పవన్ కళ్యాణ్‌తో కలిసి కీలక సన్నివేశాల్లో పాల్గొంటున్నారని సమా చారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవే గంగా జరుగుతోంది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, Printed at MEDCHAL MALKAJGIRI and Published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur, Editor : KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, Chief Editor : Mare Chinna Babu CONTACT : 9490617567, 94906 17666